**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

اِنَّمَا الۡمُؤۡمِنُوۡنَ
الَّذِيۡنَ اِذَا ذُكِرَ اللّٰهُ
وَجِلَتۡ قُلُوۡبُهُمۡ

**అనువాదం:** అల్లాహ్ జపము చేయబడినప్పుడు ఎవరి హృదయములు భయపడునో వారే విశ్వాసులు.
**(అన్ఫాల్: 03).**


بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ نَحۡمَدُهٗ وَنُصَلِّيۡ عَلٰى رَسُوۡلِهِ الۡكَرِيۡمِ وَعَلٰى عَبۡدِهِ الۡمَسِيۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَكُمُ اللّٰهُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్
**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్
(Telugu)వార పత్రిక ఖాదియాన్
Weekly **BADAR**
**Qadian**

సంపుటి: **8**
సంచిక : **7-8**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**16-23 ఫిబ్రవరి 2023 క్రీ, శ. 24 రజబ్ 1444 హి,ఖ. 16-23 తబ్లీఘ్ 1402 హి, శ.**


## అహ్మాదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِيۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

## అహ్మదియ్యా కేంద్రం ఖాదియాన్ దారుల్ అమాన్‌లో విజయవంతముగా, శుభప్రదముగా 127వ జల్సా సాలాన నిర్వాహణ.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ జల్సాల ద్వారా ధార్మికం, ఆధ్యాత్మికంతోపాటు సుగుణాలు కూడ అభ్యున్నతి చెందుతాయని తెలిపారు. ఇందుకోసం వారు (అ) చాలా ప్రత్యేక శ్రద్ధను కనబర్చినారు.**

**ఈ లక్ష్య సాధన కోసమే అహ్మదీయులు ఉన్నటు వంటి ప్రపంచంలో ని అన్ని దేశాలలో జల్సా సాలానలను నిర్వహించడం జరుగుతుంది.**

**1891నాటి జల్సాలో 75 మంది, 1892 నాటి జల్సాలో 327 మంది పాల్గొన్నారు.**
**నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం ఎంతగా వర్షిస్తుందనగా ప్రతి దేశంలో వేలాది సంఖ్యలో సభ్యులు పాల్గొనడాన్ని అల్లాహ్ తాలా మనకు చూపుతున్నాడు. ..ఇవి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తాలా చేసిన వాగ్దానాలు మరియు సహాయ సహకారాలకు నిదర్శనాలు కావా?. ఖచ్చితముగా నిదర్శనాలే.**

**ఒకే సమయంలో అన్ని దేశాల వారు నా మాటలను వింటున్నారు, మనలను చూస్తున్నారు. మనం కూడ వారిని చూస్తున్నాము. ఇది కూడ అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తో చేసిన వాగ్దానంను నెరవేర్చడమే.**

**మనం ఈ అనుగ్రహాల నుండి ప్రయోజనాన్ని పొందుతూ, ఆయా లక్ష్యాన్ని నెరవేర్చుటకు తమ వంతు బాధ్యతలను కూడ నెరవేర్చవలసి ఉంటుంది. మనం ఈ జమాఅత్‌లో చేరిన తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాలను, ప్రతిజ్ఞలను నెరవేర్చవలెను. తమలో స్వచ్ఛమైన మార్పును కల్గించుకోవలెను.**

**బైఅత్ నిబంధనలలో నుండి రెండవ బైఅత్‌కు చెందిన నిబంధనలను గూర్చి ప్రస్తావించెదను. ఒకవేళ వాటికి అనుగుణముగా మనం మన జీవితాలను మల్చుకున్నచో మనలో మరియు ఈ ప్రపంచంలో ఒక గొప్ప విప్లవాన్నే సృష్టించవచ్చును.**

**రెండవ నిబంధనలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు 9 చెడులను గూర్చి ప్రస్తావించారు. ఈ చెడులను వీడినచో మానవుడు ఆధ్యాత్మిక పరంగా, సుగుణాల పరంగా ఎంతగానో అభివృద్ధి చెందుతాడు.**

**లజ్నా ఇమాఉల్లాహ్ ఉపశాఖను స్థాపించి నేటికి 100 సంవత్సరాలు పూర్తి అయినాయి. కావున మహిళలు ఈ వంద సంవత్సరాల కాలంలో ఏ స్థాయి మేరకు తమలో మార్పులను తెచ్చుకున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలి.**

**జల్సాలో పాల్గొన్న ప్రతి వ్యక్తి ఏ విధముగానైన జల్సాలో పాల్గొన్నకూడ వారు తమలో ఒక పవిత్ర మార్పును కల్పించుకుంటానని ప్రతిజ్ఞ చేసుకోవాలి. బైఅత్ వాగ్దానాన్ని తమ శక్తి సామార్థ్యముల మేరకు చెల్లించాలి. ఇందుకు అల్లాహ్ తాలా మనందరికి భాగ్యాన్ని కల్గించుగాకా!.**

**ఎం.టి.ఏ ఇంటర్నేష్నల్ ద్వారా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇస్లామాబాద్, యు.కే నుండి జల్సాలో పాల్గొన్న సభ్యులను ఉద్దేశించి విశ్వాసభరితమైన ప్రసంగాన్ని ఇచ్చారు.**

అల్ హందులిల్లాహ్ జల్సా సాలాన ఖాదియాన్ బుస్తానే అహ్మద్‌కు చెందిన విశాల భూభాగంలో 23,24,25 డిసంబర్ 2022 వ తేదిలలో అనగా శుక్రవారం, శనివారం, ఆదివారాలలో ఎంతో గొప్పగా నిర్వహించబడి ఎంతో విజయవంతముగా ముగింపుకు చేరుకున్నది. ఇంతకు పూర్వము కరోన మహామ్మారి వలన 2019 మరియు 2020లో ఈ జల్సా సాలానలను నిర్వహించలేదు. కాని 2021లో మాత్రం పరిమిత సంఖ్యతో జల్సా సాలానను నిర్వహించడం జరిగింది. అల్ హందులిల్లాహ్ ఈ సంవత్సరం జల్సా సాలాన ఖాదియాన్ తమ పూర్తి వైభవంతో మరల నిర్వహించుకోవడం జరిగింది. దేశంలోని సుదూర ప్రాంతాల నుండి అహ్మదియ్యా అభిమానులు ఎంతో ఉత్సాహంతో , ఆనందంతో, ఆసక్తితో జల్సాలో పాల్గొనుటకు ఖాదియాన్‌కు చేరుకున్నారు. జల్సా సాలాన రోజులు దగ్గరికి వస్తున్నా కొద్ది ఖాదియాన్ దారుల్ అమాన్ ఎంతో సౌందర్యవంతముగా వెలుగులను విరజిమ్ముతూ ప్రకాశించసాగింది. అలా ఖాదియాన్ పూర్తి స్థాయిలో అతిథులతో నిండి పోయింది. ఎటు చూసిన, ఎటు వెళ్ళిన నలువైపులా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథులే కనిపించేవారు. విదేశాల నుండి కూడ చాలా పెద్ద సంఖ్యలో అహ్మదియ్యా అభిమానులు జల్సా సాలానలో పాల్గొనడానికి వచ్చారు. ఖాదియాన్ దారుల్ అమాన్ అనబడే ఈ ప్రియమైన నగరం మరొక్కసారి సంతోషంతో కళకళలాడుతూ నిండుగా కనిపించసాగింది. అతిథులు రావడానికి ముందే విద్యుత్ మరియు వీధి దీపాలకు చెందిన శాఖవారు నగరపు వీధులన్నింటిలో, దారుల వెంట, ట్యూబ్‌లైట్ల ద్వారా రాత్రివేళలో కాంతులను విరజిమ్మునట్లు ఏర్పాట్లు చేశారు. బెహస్తి మఖ్బరా, మస్జిద్ ముబారక్, మస్జిద్ అక్సా మరియు మినారతుల్ మసీహ్‌లకు చిన్న చిన్న రంగురంగుల లైట్లను పెళ్ళి కూతురి మాదిరిగా అమర్చినారు. ఆ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ఆధ్యాత్మికమైన నగరం తమ ఆధ్యాత్మికత శోభతో పాటుగా ఈ బాహ్య అలంకరణలతో కాంతిని వెదజల్లసాగింది. (9వ పేజిలో చదవండి).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

నేటి నుండి ఖాదియాన్ లో జల్సా సాలాన ప్రారంభమవుచున్నది. అదే విధముగా మరికొన్ని ఆఫ్రికన్ దేశాలలో కూడ జల్సా సాలాన నిర్వహించబడుతుంది. అల్లాహ్ తాలా ప్రతి దేశపు ప్రతి జల్సాను అన్ని విధాలుగా శుభప్రదము చేయుగాకా!. ఇన్షా అల్లాహ్ ఆదివారం జల్సా చివరి రోజున ఖాదియాన్ జల్సాను ఉద్దేశించి ప్రసంగించడం జరుగుతుంది.

ఈ జమాఅతు సత్యనిదర్శనానికి చాలా ఆధారాలున్నాయి. వాటన్నింటిని వివరించడం కూడ సాధ్యం కాదు. ఇస్లాంను తీవ్రముగా అవమానిస్తున్నారు కావున అల్లాహ్ తాలా ఆ అవమానంను దూరం చేసి ఈ జమాఅత్ వైభవాన్ని ప్రదర్శించాలని నిశ్చయించుకున్నాడు.

ఇదే ఇస్లాం, ఈ లక్ష్య సాధన కోసమే నేను అవతరించబడ్డాను. కావున ఈ లక్ష్యం కోసమే ప్రవహింప జేయుచున్న ఈ చెలిమ వద్దకు రాకుండా ఎవరైతే ఉన్నారో వారందరు ఎంతో దురదృష్ట వంతులు. ఒకవేళ కొంతైనా తీసుకోవాలనుకున్నచో, లక్ష్యాన్ని సాధించాలనుకున్నచో ఈ చెలిమ వైపు అడుగులు వేయడం, ఆ చెలిమ ఒక అంచున తన నోటిని పెట్టడం ఒక సత్యాన్వేషకునికి చాలా అవసరం. ఎందుకనగా అల్లాహ్ తాలా ముందు తన అన్య ఆలోచనలతో కూడిన చొక్కాను విప్పి సాష్టంగ పడకుండా, ప్రాపంచిక పరువు ప్రతిష్టలు పోయినా కూడ, కష్టాల కడలు పర్వతాల వలే మీద పడినా కూడ నేను అల్లాహ్‌ను వీడను అని వాగ్ధానం చేయనంత వరకు ఇది సాధ్యం కాదు.

ఇస్లాం శుభములు అవతరించని కాలమంటూ లేదని నేను అంగీకరిస్తున్నాను. కాని ఈ మధ్య కాలంలో కూడ దైవ దాసులు, దైవ జనులు అవతరిస్తూనే వచ్చారు. నిజానికి వారి సంఖ్యను చూసినచో సన్మార్గము నుండి తప్పిపోయి ఇస్లాం నుండి దూరంగా వెళ్ళిపోయినా కోట్లాది ప్రజల ముందు చాలా తక్కువగా ఉన్నది. అందుకే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ప్రవక్తుత్వపు దృష్టితో ఆ కాలాన్ని చూశారు. ఆ కాలానికి ఫైజే ఆవజ్ అని పిలిచారు. కాని నేడు అల్లాహ్ తాలా సంకల్పించాడు. మరొక అసంఖ్యాకమైన వర్గాన్ని పుట్టించి వారిని అనుచరుల వర్గముగా పేర్కొన్నాడు.

గుర్తుంచుకొనుము. ఆత్మ పరిశుభ్రత వలనే వివేకం పెరుగుతుంది. మానవుడు తన ఆత్మను ఎంతగా పరిశుభ్రము చేసుకుంటాడో అంతే స్థాయిలో అతని వివేకం కూడ పెరుగుతుంది. దేవదూతలు అతని ముందు నిలబడి అతనికి సహాయం చేస్తుంటారు.

అల్లాహ్ తాలా తన నిజమైన భక్తులను అలాంటి సందర్భాలలో తప్పకుండా కాపాడుతాడు. ఆ దృశ్యాన్ని చూసి ప్రపంచం ఆశ్చర్యపోతుంది. మంటలో పడిన తరువాత కూడ హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ప్రాణాలతో బయటికి వచ్చారు. ఇది ప్రపంచానికి ఆశ్చర్యకరమైన ఆంశం కాదా?. ఒక భయంకరమైన తూఫాన్ నుండి హజ్రత్ నూహ్ అలైహిస్సలాం మరియు వారి మిత్రులు సురక్షితముగా బయట పడడం చిన్న పాటి విషయమా?. ఇలాంటి ఎన్నో దృశ్యాలు మన ముందున్నాయి. స్వయముగా అల్లాహ్ తాలా నేటి కాలంలో కూడ తన స్వహస్తాలతో ఎన్నో మహత్యములను చూపించాడు.

ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించెదను. ఫజల్ అహ్మద్ డోగర్ గారు 21 డిసంబర్‌న 75 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. రెండవ మలిక్ మన్సూర్ అహ్మద్ ఉమర్ గారిది. మూడవ ప్రస్తావన ఈసా జౌఫ్ గారిది. వీరు గేంబియాకు చెందిన ముఅల్లిమ్ సిల్‌సిలా గారిది .ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 23 డిసంబర్ 2022, (23 ఫతహ్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేటి నుండి ఖాదియాన్ లో జల్సా సాలాన ప్రారంభమవుచున్నది. అదే విధముగా మరికొన్ని ఆఫ్రికన్ దేశాలలో కూడ జల్సా సాలాన నిర్వహించబడుతుంది. అల్లాహ్ తాలా ప్రతి దేశపు ప్రతి జల్సాను అన్ని విధాలుగా శుభప్రదము చేయుగాకా!. ఇన్షా అల్లాహ్ ఆదివారం జల్సా చివరి రోజున ఖాదియాన్ జల్సాను ఉద్దేశించి ప్రసంగించడం జరుగుతుంది. ఆఫ్రికన్ దేశాలు కూడ పాల్గొంటాయి. 7,8 దేశాలు. వాటిని ఎం.టి.ఏ ద్వారా ప్రత్యక్ష ప్రసారాల ద్వారా కలుపుటకు ప్రయత్నించడం జరుగుతుంది. మొత్తానికి ఈ దేశాల ప్రజలు ఒకచోట కూర్చొని జుమా ప్రసంగం వింటున్నారు కావచ్చు. శ్రద్ధతో వినే ఒక ప్రత్యేక వాతవరణం ఏర్పడి ఉండవచ్చును. అందుకే నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి పదాలలోనే హుజూర్ (అ) అవతరణ ఉద్దేశమును గూర్చి , జమాఅత్ స్థాపన యొక్క లక్ష్యమును గూర్చి తెలుపాలని నిర్ణయించుకున్నాను. ఈ ఆంశంలో హుజూర్ (అ) అనేక ఉపదేశాలు చేశారు.

చాలా మంది నూతన అహ్మదీయులు మరియు క్రొత్త తరాలకు చెందిన అహ్మదీయులు కూడ ఈ జల్సాలలో పాల్గొనబోవుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ పదాలు వారి వరకు చేరకపోవచ్చును. కావున వారి విశ్వాసాన్ని, నమ్మకాన్ని, స్వచ్ఛతను, విధేయతను ఈ రోజులలో ప్రత్యేకించి పెంపొదించుకొనుటకు, వృద్ధి చేసుకొనుటకు, అల్లాహ్ తాలాతో సహాయంను కోరుకుంటూ హుజూర్ (అ) అవతరణ ఉద్దేశాన్ని మరియు తమ తమ బాధ్యతలను గూర్చి తెల్పుకొనుటకు, అవగాహన పెంచుకొనుటకు ఈ విషయాలను తప్పకుండా తెలుసుకోవలసి ఉంటుంది.

అహ్మదియ్య జమాఅత్‌ను స్థాపించుటకు గల ముఖ్య ఉద్దేశమేమిటి?. నేటి కాలములో దాని స్థాపన యొక్క ఆవశ్యకత ఏమిటి?. ఈ విషయాన్ని తెలియజేస్తూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. “ఇది ఎంతో శుభకరమైన కాలము. అల్లాహ్ తాలా ఈ క్లిష్ట సమయంలో కేవలం తన అనుగ్రహంతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవాన్ని బహిర్గతం చేయుటకు ఈ శుభసంకల్పాన్ని నిశ్చయించుకున్నాడు. అంతర్గతముగా ఇస్లాంకు సహాయంను అందించుటకు ఏర్పాట్లు చేశాడు. ఇందుకోసం ఒక జమాఅత్‌ను స్థాపించాడు. ఇస్లాం కోసం తమ హృదయాలలో ఒక బాధను కల్గియున్న వారిని, దాని గౌరవం, ప్రతిష్టలు మనస్సులో గలవారిని నేను అడుగునదేమనగా, ఇస్లాం మరియు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను రాత్రింభవళ్ళు అవమానించునట్టి ఈ కాలం కంటే ఎక్కువ భయంకరమైన కాలంను గతంలో చూశారా?. ఖుర్‌ఆన్ షరీఫ్‌ను కించపర్చినట్లుగా చూశారా?. ముసల్మానుల పరిస్థితిని చూసి నాకు చాలా బాధ

మరియు దు:ఖం కల్గుతుంది. ఈ అవమానాన్ని గ్రహించే వివేకం కూడ వారిలో లేకపోవడాన్ని చూస్తే నా బాధ ఇంకా పెరిగిపోతుంది. అల్లాహ్ తాలాకు ఆంః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవం పట్ల ఏ మాత్రం దృష్టి లేదా?. ఇంత జరుగుతున్నా కూడ అతడు ఆకాశ పరంపరను స్థాపించకుండా ఉంటాడా?. ఇస్లాం వ్యతిరేక శక్తుల నోటిని మూయించి హుజూర్ (స) వైభవాన్ని, పవిత్రతను ప్రపంచంలో వ్యాపింపజేయడా?. వాస్తవానికి అల్లాహ్ తాలా మరియు అతని దూతలు స్వయముగా ఆంః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పంపుతున్నారు. మరి ఇలాంటి అవమానకర సమయంలో ఎంతగానో దరూద్ పంపవలసిన ఆవశ్యకత ఉన్నది. అందుకే అల్లాహ్ తాలా ఆ ఆవశ్యకతను ఈ జమాఅతు రూపంలో వ్యక్తపర్చాడు. ”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 13-14, ఎడిషన్ 1984)

ఇది మన బాధ్యత. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించిన వారి బాధ్యత. ఈ జమాఅతులో చేరినవారు తమ స్థితి గతులను చక్కదిద్దుకుంటూ ఆంః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్‌ను కూడ పంపాలి. ప్రత్యేకించి ఈ రోజులలో ప్రత్యేక శ్రద్ధతో దరూద్ పఠించుటకు ప్రయత్నించాలి.

ఎప్పుడైతే మనం అధికముగా ఆంః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పంపుతామో అప్పుడే మనం హుజూర్ (అ) తెల్పినట్లుగా ఆంః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవాన్ని, వైభవాన్ని స్థిరపర్చినవారము అవుతాము.

మరల తమ అవరతణ ఉద్దేశమును గూర్చి తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు: “కనుమరుగైన ఆంః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవాన్ని మరల స్థాపించుటకు, ఖుర్ఆన్ షరీఫ్ సత్యతను ప్రపంచానికి చూపించుటకు నేను పంపబడ్డాను. ఈ పనులన్ని కొనసాగుతున్నాయి. కాని ఎవరి కన్నులపై పట్టి కట్టబడిందో వారు చూడలేకపోతున్నారు. నిజానికి ఈ జమాఅత్ నేడు సూర్యుని వలే ప్రకాశిస్తుంది. ఆయా చిహ్నాలకు, సంకేతాలకు ఎంత మంది సాక్షిగా ఉన్నారనగా, ఒకవేళ వారందరిని ప్రోగు చేసినచో వారి సంఖ్య ఈ భూమండలంపై ఒక రాజుకు ఉన్నటు వంటి సైన్యానికి సమానంగా ఉంటుంది. ”

ప్రపంచంలోని వివిధ దేశాలలో నేడు నిర్వహిస్తున్న ఈ జల్సాలు మరియు వాటిలో పాల్గొంటున్న వేలాది అహ్మదీయులు కూడ ఈ చిహ్నాలలో ఒక చిహ్నాముగానే చెప్పవచ్చును.

హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. “ ఈ జమాఅతు సత్యనిదర్శనానికి చాలా ఆధారాలున్నాయి. వాటన్నింటిని వివరించడం కూడ సాధ్యం కాదు. ఇస్లాంను తీవ్రముగా అవమానిస్తున్నారు కావున అల్లాహ్ తాలా ఆ అవమానంను దూరం చేసి ఈ జమాఅత్ వైభవాన్ని ప్రదర్శించాలని నిశ్చయించుకున్నాడు. ”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 14, ఎడిషన్ 1984)

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు: “ ఈ కాలం కూడ ఆధ్యాత్మిక పరంగా యుద్ధ కాలం. షైతాన్‌తో యుద్ధం ప్రారంభమైనది. షైతాన్ తన పూర్తి ఆయుధాలతో, ఎత్తుగడలతో ఇస్లాం యొక్క కోటపై దాడులు చేస్తున్నది. పైగా ఇస్లాంను ఓడించాలని చూస్తున్నది. కాని అల్లాహ్ తాలా మాత్రం నేటి ఈ చివరి యుద్ధంలో షైతాన్‌కు శాశ్వతమైన ఓటిమిని చేకూర్చడం కోసం ఈ జమాఅత్‌ను స్థాపించాడు. ” కావున ఈ ఆంశం ప్రతి అహ్మదీయుడిని తన బాధ్యత వైపు మరలించాలి.

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ ఈ కాలాన్ని గుర్తించిన వారు ఎంతో అదృష్టవంతులు. నేటికి కొంత కాలమే మిగిలియున్నది. అయినా కూడ పుణ్య ఫలంలు లభిస్తాయి. కాని అతి త్వరలోనే అల్లాహ్ తాలా ఈ జమాఅత్ యొక్క సత్యతను సూర్యుని ప్రకాశం కంటె ఎక్కువగా ప్రకాశింప జేయును. ఆ కాలం పుణ్య ఫలములకు అనుగుణమైన కాలం కాజాలదు. ప్రాయశ్చిత్తపు ద్వారము కూడ మూసివేయబడినట్లు అగును. ఈ సమయంలో నన్ను స్వీకరించువారికి బహిర్గతముగా తన మనస్సుతో ఒక గొప్ప అంతర్యుద్ధము చేయవలసి ఉంటుంది. కొన్ని సందర్భాలలో అతడు తన అన్నదమ్ములను కూడ వీడవలసి వస్తుంది. అతని ప్రాపంచిక వ్యాపారములలో ఆటంకములు కల్గును. అతనికి తిట్లు వినవలసి వస్తుంది. శాపనర్థాలను వినవలసి ఉంటుంది. కాని వీటన్నింటికి ప్రతిఫలము అల్లాహ్ సన్నిధిలో అతనికి లభిస్తుంది. ”

మరల ఇట్లు తెలిపారు. “ కాని రెండవ ఘడియ వచ్చినచో ” అనగా ఆ విజయపు సమయం వచ్చినచో “ ఎంతో వేగంగా ప్రాపంచికత నుండి దృష్టి మరల్చును. ఒక ఎత్తైన పర్వతం నుండి నీరు క్రిందికి కారినట్లుగా .” అనగా అభివృద్ధి చెందు కాలంలో“ ఆ సమయంలో ఎవరు కూడ వ్యతిరేకించు వారు కనిపించరు. అలాంటి సమయంలో విశ్వసించడం ఏ మాత్రం ప్రయోజనాన్ని కల్గించును?. ”అలాంటి సమయంలో విశ్వసించడంను ఒక విశ్వాసమే అనబడుతుందా?. “ఆ సమయంలో విశ్వసించడం ధైర్యవంతుని లక్షణం అనుపించుకోదు. పుణ్య ఫలము ఎల్లప్పుడు బాధించు సమయంలో నే లభిస్తుంది.”

మరల ఇలా తెలిపారు. “ హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఆంః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించి ఒకవేళ మక్కాలోని సభ్యత్వాన్ని వదిలి వేసినచో అల్లాహ్ తాలా వారిని ఒక ప్రపంచానికే రారాజును చేశాడు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి కూడ ఆ దుప్పటిని కప్పుకున్నారు. .........” అనగా మేము పడవను నీటిలో వేశాము. కావున ఇక జరిగిన జరుగనివ్వుము. దానికి “ కి అనుగునట్లుగా హుజూర్ (స)ను స్వీకరించారు. అలాంటప్పుడు అల్లాహ్ తాలా వారి ఏదేని ప్రతిఫలమును ఇవ్వకుండా వదలి వేశాడా?. అలా ఎన్నడు జరుగదు. ఎవరైతే అల్లాహ్ తాలా వైపు కొద్దిగా అడుగులు వేసినా కూడ అతనికి అతని ప్రతిఫలములు లభించనంత వరకు అతడు మృతి చెందడు. కదలిక తప్పనిసరి. మరొక హదీస్‌లో ఇలా గలదు. ఒకవేళ ఎవరైనా అల్లాహ్ తాలా వైపు సాధారణముగా నడుచుకుంటూ వచ్చినా కూడ అల్లాహ్ తాలా అతని వైపు పరుగెత్తుకుంటూ వస్తాడని గలదు.

విశ్వాసము అనగా కొంత గోప్యముగా ఉన్నప్పుడే విశ్వసించాలి. ఎవరైతే నెల వంకను చూస్తారో వారి చూపే స్పష్టమైన చూపు అని అంటారు. “ అనగా మొదటి రోజు కనిపించే చంద్రుని చూసినవారిదే దూరదృష్టి గలవాడు అని అనబడుతాడు.. “ కాని 14 రోజున కనిపించే చంద్రున్ని చూసిన అరిచేవాడిని ” నేను చంద్రున్ని చూశాను అని అరిచేవాడిని. “ పిచ్చివాడిగా భావిస్తుంటారు. ”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 25-26, ఎడిషన్ 1984)

కావున నేడు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించు వారు చాలా అదృష్టవంతులు. వారు వ్యతిరేకుల వ్యతిరేకతలను ఎదుర్కొంటూ అల్లాహ్ తాలా యొక్క ప్రీతిని పొందువారిగా నిలుస్తారు.

కేవలం విశ్వసించడంతోనే సరిపోదు, విశ్వసించిన తరువాత ఒక పవిత్రమైన మార్పు కూడ రావాలి అనే విషయాన్ని తెల్పుచూ మరల ఇలా తెలిపారు.

స్వచ్ఛమైన ఏకేశ్వరవాదంను మానవుడు అనుసరించినప్పుడే అల్లాహ్ తాలా అనుగ్రహాలు కూడ అతనిపై అధికముగా కురుస్తుంటాయి. మరల వారు ఇలా తెలిపారు. “ఏ వ్యక్తి అయితే కేవలం అల్లాహ్ తాలాకు భయడుతూ అల్లాహ్ మార్గంను అన్వేషించుటకు ప్రయత్నిస్తాడో, ఆ లక్ష్యయ సాధన కోసం దుఆలు చేస్తుంటాడో అల్లాహ్ తాలా తన సృష్టి ధర్మం (వల్లజీన జాహదు ఫీనా లనహదియన్నహుం సుబులనా (అన్‌కబూత్:70) అనగా ఎవరైతూ మాలో ఒకరిగా మా మార్గంను పొందుటకు ప్రయత్నం చేస్తారో మేము వారికి మా మార్గంను చూపుతాము)కు అనుగుణముగా స్వయముగా అతని చేతిని పట్టుకొని అతనికి మార్గంను చూపుతాము. అతనికి మనస్సుతృప్తిని కూడ ప్రసాదిస్తాను. అంతేగాని ఒకవేళ మనస్సు అంధాకారంతో నిండి యుండి, నోటి నుండి దుఆలు వెలువడడం భారమైనచో, విశ్వాసం అన్యారాధన మరియు దురాచారలపై ఉన్నచో అతడు చేయు దుఆ ఏమి అనబడుతుంది?. అతని యాచన ఏమి అనబడుతుంది?. వాటిపై ఎలాంటి ఉత్తమ ఫలితములు వెలువడవు. మానవుని మనస్సు స్వచ్ఛత, సత్యతతో నిండి యుండనంత వరకు, అన్ని రకాల అడ్డదారుల, అసంబద్ధ కోరికల ద్వారాలను తమపై మూసుకోని అల్లాహ్ తాలా ఎదుట చేతిని చాపనంత వరకు అల్లాహ్ తాలా సహాయ సహకారాలు పొందుటకు అతడు అర్హుడు కాజాలడు. కాని ఎప్పుడైతే అతడు అల్లాహ్ తాలా యొక్క గుమ్మంపై పడిపోతాడో, అతనినే యాచిస్తాడో అప్పుడే అతని ఆ స్థితి అల్లాహ్ తాలా యొక్క సహాయాన్ని దయానుగ్రహాలను ఆకర్షించునట్టిదిగా మారుతుంది.

అల్లాహ్ తాలా ఆకాశం నుండి మానవుని మనస్సులోని మూలాలను త్రొంగి చూస్తూంటాడు. ఒకవేళ ఏదేని మూలలో ఏదేని అంధాకారం గాని లేదా అన్యారాధన మరియు దురాచారముల ఆనవాళ్ళు కనిపించిన కూడ అతని దుఆలు అతని ప్రార్థనలు అతని ముఖముపైనే త్రిప్పి కొట్టబడుతాయి. ఒకవేళ మనస్సు అన్ని రకాల మనోవాంచలు , స్వార్థ ప్రయోయజనాలు, అంధాకారాల నుండి పవిత్రముగా, పరిశుభ్రముగా ఉన్నట్లుగా కనిపించినచో అట్టి మనస్థత్వం గలవారి కోసం అల్లాహ్ దయానుగ్రహపు ద్వారములు తెరుచుకోబడుతాయి. అతనిని తన ఆధీనంలోకి తీసుకొని స్వయముగా అతడే అట్టివారి సంరక్షణ బాధ్యతలను చేపట్టుతాడు. ”

మరల ఇలా తెలిపారు. “ఈ జమాఅత్‌ను అల్లాహ్ తాలా స్వయముగా తన స్వహస్తాలతో స్థాపించాడు. అయినా కూడ చాలా మంది ఈ జమాఅతులోకి తమ స్వప్రయోజనాల కోసం చేరుతుండడాన్ని మనం చూస్తున్నాము. ఒకవేళ వారి

ప్రయోజనాలు పూర్తిగావించబడినచో మంచిది. లేనిచో వారి విశ్వాసం, వారి ధర్మం వారికే తెలియదు. " కొందరు ఏదో ఉద్దేశంతో బైఅత్ చేస్తుంటారు. ఈ ఆంశంను గూర్చిన మిక్కిలి వివరాలు మరొక చోట ఈ విధముగా తెలిపారు. "మనో వాంచలు విగ్రహారాధనలతో సమానం. వారు మనస్సుపై పరదాలను ధరించుకొని వస్తారు. ఇలాంటి వారు ఒకవేళ బైఅత్ చేసినా కూడ ఏదో ఒక విధముగా దారి తప్పిపోతుంటారు.

మానవుడు తన మనోవాంచనలను వీడి స్వచ్ఛమైన ఏకేశ్వరవాదంను అనుసరించడమే మన జమాఅతు స్థాపన యొక్క ఉద్దేశం.

నిజమైన సత్యాన్వేషకుడై ఉండాలి. లేనిచో అతడు తన లక్ష్యమును నెరవేరక పోవడాన్ని చూసి వెంటనే ఈ జమాఅత్‌నుండి వేరుగా వెళ్ళిపోవును. సిరి సంపదలు సంపాదించుకోవాలనే ఉద్దేశంతోనే అనుచరులు రజి అం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించారా?. " అలా కాదు. హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. " ...... అనుచరుల జీవితాన్ని చూసినచో వారిలో ఏ ఒక్కరి విషయంలో కూడ ఇలాంటి సంఘటన చోటు చేసుకోలేదు. వారు ఎన్నడు కూడ అలా చేయలేదు. మా బైఅత్ ప్రాయశ్చిత్తంతో కూడిన బైఅత్ అనబడుతుంది. కాని అనుచరుల బైఅత్ తలను నరికించుకోవడం కోసం చేసిన బైఅత్. " అనుచరుల జీవితం. ఇప్పుడే నేను కొన్ని ఘటనలను తెలిపాను. గత జుమా ప్రసంగాల వరకు అనుచరుల జీవితపు ఘట్టాల పరంపర చాలా కాలం వరకు కొనసాగుతూ వచ్చింది. ఏ విధముగా వారు తమ తలలను నరికించుకోవడం కోసం సిద్ధముగా ఉండేవారో తెలుస్తుంది. " ఒకవైపు బైఅత్ చేసేవారు, రెండవ వైపు తమ సిరి సంపదలను, గౌరవ మర్యాదలను, ప్రాణాలపై కూడ ఆశలను వదులుకున్నారు. ఒక విధముగా చూసినచో వారు తమ ఏ వస్తువుకు కూడ యజమానులు కానివారి వలే ఉండేవారు. ఆ విధముగా వారు తమ ఆశలన్నింటిని ఈ ప్రపంచం నుండి వదిలి వేశారు. అన్ని రకాల గౌరవ మర్యాదలు, విలువలను అన్నింటిని వదిలి వేశారు. వారు చక్రవర్తులవుతారు అని ఎవరు ఊహించగలిగారు?. వారు అన్యదేశాలను జయిస్తారని ఎవరు భావించారు?. ఇలాంటి ఆలోచనలు వారి మనస్సులో, ఊహలలో కూడ లేకుండెను. నిజానికి వారు అన్ని రకాల నమ్మకాలను, ఆశలను వదులుకున్నారు. ఎల్లప్పుడు దేవుని మార్గంలో అన్ని రకాల బాధలను, ఇబ్బందులను ఎంతో ఇష్టముగా భరించుటకు సిద్ధముగా ఉంటారు. చివరికి ప్రాణాలను కూడ అర్పించుటకు సిద్ధముగా ఉంటారు. ఒక విధముగా చెప్పదలచినచో వారి ఈ ప్రపంచానికి చెందిన వారే కాదు అన్నట్లుగా విడివిగా ఉండేవారు. కాని అల్లాహ్ తాలా వారిపై తన అనుగ్రహాలను కురుపించాడు. వారికి అనుగ్రహించాడు. ఇది వేరొక విషయం. ఈ మార్గంలో తమ సర్వస్వాన్ని అర్పించిన వారికి ఎన్నేన్నో అనుగ్రహించాడు. "

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 396-398, అనుబంధం, ఎడిషన్ 1984)

మరల ఉపదేశిస్తూ ఇలా తెలిపారు. నిజమైన దైవత్వంను స్థాపించుటకు, అల్లాహ్ పట్ల ప్రేమాభిమానాలను పెంపోదించుటకే ఈ జమాఅతును స్థాపించడం జరిగిందని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు. " అల్లాహ్‌ను అభిమానించడం అనగా అర్థమేమిటి?. అనగా తమ తల్లిదండ్రులను, భార్యను, పిల్లలను, తమ వ్యక్తిత్వాన్ని, మొత్తానికి అన్నింటిపై అల్లాహ్ తాలా ప్రీతికి ప్రాధాన్యతను ఇవ్వడం అని అర్థం. ఈ క్రమంలోనే ఖుర్ఆన్ షరీఫ్‌లో ఈ విధముగా గలదు. ఫజ్‌కురూల్లాహా క జిక్‌రికుం ఆబాఅకుం అవ్ అషద్ద జిక్‌రన్ (అల్ బఖ్రాహ్: 201) అనగా మీరు మీ తలిదండ్రులను గుర్తు చేసుకుంటారో ఆ విధముగా మీరు అల్లాహ్ తాలాను గుర్తు చేసుకోవలెను. మరొక విధముగా చెప్పదలచినచో అంతకు రెట్టింపుగా, ఉన్నత స్థాయికి చెందిన ప్రేమతో గుర్తుచేసుకొనుము. ఇప్పుడు ఇక్కడ కూడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మీరు అల్లాహ్‌ను తండ్రి అని పిలువుము అని ఎక్కడ బోధించలేదు. ఇలా ఎందుకు నేర్పించాడు అనగా మీరు కూడ క్రైస్తవుల వలే మోసపోకూడదు అని, అల్లాహ్‌ను ఓనా తండ్రి అని పిలువకూడదని ఇలా నేర్పించాడు. ఒకవేళ ఎవరైన అలాగైనచో మరి తండ్రి స్థాయి కంటే తక్కువ ప్రేమయే కదా? అని అభ్యంతరం తెల్పినచో దానిని దూరం చేయడం కోసం అవ్ అషద్ద జక్‌రన్ అని పేర్కొన్నాడు. ఒకవేళ అవ్ అషద్ద జిక్‌రన్ లేకుండా ఉన్నచో తప్పకుండా ఆరోపణ చేయబడేది. కాని ఇక్కడ అతడు దానిని దూరం చేశాడు."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 188, ఎడిషన్ 1984)

ఒక విశ్వాసి మనస్సులో అల్లాహ్ తాలా పట్ల ఉండవలసిన ప్రేమ ఇది. ప్రాపంచిక ప్రేమలన్నింటిపై అల్లాహ్ తాలా ప్రేమయే అధికముగా ఉండవలెను. ఇంతటి ప్రేమాభిమానాలు మనలో ఉన్నాయా? అని, ఇందుకోసం మన మనస్సులో ఏ విధమైన ఆకాంక్ష మరియు ఆత్రుత ఉన్నది? అని కూడ మనలను మనం పరీక్షించు కోవాలి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఈ ప్రేమను గూర్చి ఇంకా విశ్లేషించుతూ, దాని ప్రామాణికమును గూర్చి ఇలా తెలిపారు. " నిజమైన దైవ ఏకత్వంను స్థాపించడం కోసం అల్లాహ్ తాలా యొక్క ప్రేమను పూర్తి స్థాయిలో పొందుటకు ప్రయత్నించవలెను. ఆచరణాత్మకముగా తమ ప్రేమను చూపనంత వరకు ఆ ప్రేమ నిరూపించబడదు. కేవలం మాటలతో నిరూపితం కాదు. ఒకవేళ ఎవరైన పటిక బెల్లం పేరును ఉచ్ఛరించినచో " తీపి పదార్థం లేదా పంచదార పేరు ఉచ్ఛరించినచో " ఎన్నడు వారి నోరు తీపికాజాలదు. " తియ్యదనం రాదు. " కేవలం నోటి మాటలతో ఎవరిని అయినా స్నేహితుడని అంగీకరించినప్పుడు ఒకవేళ ఏదేని ఆపదగాని అవసరం గాని వచ్చిపడినచో అతనికి సహాయం చేయకుండా ఉన్నట్లైయితే అతడు నిజమైన మిత్రుడు అనిపించుకోడు. అదే విధముగా కేవలం అల్లాహ్ తాలా యొక్క ఏకేశ్వరోపాసనను కేవలం నోటితోనే అంగీకరించినచో, దానికి తోడుగా ప్రేమాభిమానంను కూడ అంగీకరించి, ఆచరించనంత వరకు అది ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేదు. నిజానికి ఈ అంగీకారం కేవలం నోటి స్వీకరణతో గాకుండా ఆచరణాత్మకమైన నిదర్శనాన్ని కోరుకుంటుంది. అంతమాత్రమునా నోటి అంగీకారం ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదని భావించకూడదు. అలా కాదు. నా ఉద్దేశమేమనా నోటి అంగీకారంతో పాటు ఆచరణాత్మకమైన బలపర్చడం కూడ తప్పనిసరి అవసరం. ఇందుకోసం దేవుని మార్గంలో మీ జీవితాలను అంకితం చేయడం చాలా ముఖ్యం. '"

అనగా అన్నింటిపై అల్లాహ్ తాలాకు ప్రాధాన్యతను ఇవ్వవలెను. అన్నింటిపై అతని ఆదేశాలకు ప్రాధాన్యతను ఇవ్వవలెను. అతడు అవతరింపజేసిన ధర్మమే అన్నింటిపై ప్రాధాన్యతను కల్గియుండాలి. ధర్మానికి ప్రాపంచంపై ప్రాధాన్యతను కల్పించవలెను.

మరల ఇలా తెలిపారు: " ఇదే ఇస్లాం, ఈ లక్ష్య సాధన కోసమే నేను అవతరించబడ్డాను. కావున ఈ లక్ష్యం కోసమే ప్రవహింప జేయుచున్న ఈ చెలిమ వద్దకు రాకుండా ఎవరైతే ఉన్నారో వారందరు ఎంతో దురదృష్ట వంతులు. ఒకవేళ కొంతైనా తీసుకోవాలనుకున్నచో, లక్ష్యాన్ని సాధించాలనుకున్నచో ఈ చెలిమ వైపు అడుగులు వేయడం, ఆ చెలిమ ఒక అంచున తన నోటిని పెట్టడం ఒక సత్యాన్వేషకునికి చాలా అవసరం. ఎందుకనగా అల్లాహ్ తాలా ముందు తన అన్య ఆలోచనలతో కూడిన చొక్కాను విప్పి సాష్టంగ పడకుండా, ప్రాపంచిక పరువు ప్రతిష్టలు పోయినా కూడ, కష్టాల కడలు పర్వతాల వలే మీద పడినా కూడ నేను అల్లాహ్‌ను వీడను అని వాగ్ధానం చేయనంత వరకు ఇది సాధ్యం కాదు. " ఏది ఏమైనా కూడ అల్లాహ్‌ను వదిలి వేయకూడదు. "అల్లాహ్ తాలా మార్గంలో అన్ని రకాల త్యాగాలకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి. ఇబ్రాహీం అలైహిస్సలాం గారు ఇలాంటి గొప్ప స్వచ్ఛతనే ప్రదర్శించారు. అనగా కుమారుడిని బలి ఇవ్వుటకు సిద్ధమైనారు.

చాలా మంది ఇబ్రాహీంలను తయారు చేయడమే ఇస్లాం యొక్క ఉద్దేశము. కావున మీలో ప్రతి ఒక్కరు కూడ ఇబ్రాహీంగా మారుటకు ప్రయత్నించవలెను. నేను మీకు సత్యాన్ని తెల్పుచున్నాను. దైవజనులుగా మారండి గాని దైవజనుల తొత్తులుగా కాదు, దివ్యజ్ఞానులుగా వెలుగండి గాని దివ్యజ్ఞానుల తొత్తులుగా కాదు. కఠినమైన మార్గాల ద్వార నడుచుకుంటూ రండి." అనగా మీరు మీకంటూ ఒక స్థానాన్ని ఏర్పర్చుకోండి. అంతేగాని ఇతరులకు తొత్తులుగా మారకండి. మీరు మీ స్థాయిని దైవజనుడిగా పిలువబడు స్థాయికి చేర్చుకోండి. అప్పుడు మిమ్ములను చూసి ఇతడు పుణ్యాత్ముడు, ఇతని నుండి నేర్చుకోవాలని ఇతరులు భావించుకుంటారు. మరల ఇలా తెలిపారు." మీరు ఆయా మార్గాల నుండి రండి. నిశ్చయముగా అవి కఠినమైన మార్గాలే. కాని ఆయ ఆయా మార్గల ద్వారా వచ్చువారికి విశ్రాంతి, విరామంలు లభిస్తుంటాయి. అందుకు నిబంధన ఏమిటనగా ఆ ద్వారం ద్వారా కేవలం తెలికగా ఉన్నవారు మాత్రమే ప్రవేశించగలరు. ఒకవేళ అధిక బరువును తలపై పెట్టుకొని వెళ్ళినచో చాలా ఇబ్బంది అవుతుంది. " అనగా ఒకవేళ ప్రాపంచిక కోరికలు మరియు ప్రాపంచిక ప్రాధాన్యతల మూటను తలపై పెట్టుకున్నచో, ప్రాపంచికతయే అధికముగా ఉన్నచో, ధర్మమునకు తదుపరి స్థానం ఉన్నచో, ఆయా మార్గాల ద్వారా ప్రవేశించడం కష్టతరమవుతుంది. " ఒకవేళ ప్రవేశించదలచుకున్నచో ప్రాపంచిక అనుబంధాలతో కూడిన మరియు ప్రాపంచికతను ధర్మముపై ప్రాధాన్యతను ఇచ్చునట్టి మూటలను విసిరివేయవలెను. మన జమాఅత్ దేవున్ని సంతోషపెట్టాలని చూస్తుంది. కావున ప్రాపంచికతను విసిరివేయ వలెను.

మీరు నిశ్చయముగా గుర్తుంచుకోండి! ఒకవేళ మీలో విధేయత మరియు స్వచ్ఛత లేనిచో మీరు అబద్దీకులు అనబడుతారు. దేవుని దృష్టిలో మీరు

సత్యవంతులుగా నిలబడలేరు. ఇలాంటి స్థితిలో శత్రువుల కంటే ముందే మీరు నాశనమైపోతుంటారు. విధేయతతో కూడిన మార్గంను వీడి ద్రోహపు మార్గంను అనుసరించువారి పరిస్థితి ఇది. దేవుడు మోసపోడు. ఎవరు కూడ అతనిని మోసం చేయలేరు. అందుకే నీవు స్వచ్ఛతను, సత్యతను అలవర్చుకొనుము. ”

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 188-190, ఎడిషన్ 1984)

మరల ఏకేశ్వరోపాసనను స్థాపించడం, అల్లాహ్ తాలా పట్ల ప్రేమాభిమానాలతో నడుచుకోవడంతో పాటు అల్లాహ్ తాలా యొక్క ప్రియమైన దాసుడి పట్ల కూడ అభిమానాన్ని కల్గియుండడం కూడ తప్పనిసరియే. వీరి ద్వారానే అల్లాహ్ తాలా మనకు తన దైవత్వపు మార్గంను చూపించాడు. ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుబంధాన్ని పెంచుకోవడం, హుజూర్ (స) గారి గౌరవ మర్యాదలను కాపాడుకోవడం కోసం ప్రయత్నించడం వైపు శ్రద్ధను చూపించుతూ హుజూర్ (అ) ఒక చోట ఇలా అన్నారు. “ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తృత్వం మరియు గౌరవాన్ని మరల స్థాపించుటకే అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను స్థాపించాడు. ” ఇతరుల ఉదాహరణలను ఇస్తూ అనగా పీరుల వద్దకు వెళ్ళేవారు, సమాధులను పూజించేవారు. పైగా మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమాభిమానాలను కల్గియున్నాము అని ప్రకటనలు చేస్తూంటారు. పైగా మనలను కాఫిర్‌లు అని కూడ అంటు ఉంటారు. అంతేగాకా నవూజు బిల్లాహ్ అహ్మదీయులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని అవమానిస్తుంటారు అని ప్రచారాలు చేస్తుంటారు. ఇలాంటి వారిని గూర్చి తెల్పుచున్నారు. “ ఒక వ్యక్తి ఒకరిని ప్రేమిస్తున్నప్పుడు, అలాంటి వారు వేలాదిగా ఉన్నచో అలాంటి ప్రేమకు ఎలాంటి ప్రాముఖ్యత ఉండును?. ”

అనగా ఒక వ్యక్తి ఒకరి ప్రేమికుడైనచో, దానికి తోడుగా చాలా మంది ఇతర ప్రియుళ్ళు ఉన్నచో ఎవరినైతే ప్రేమిస్తున్నాని వాగ్దానం చేస్తున్నాడో ఆ ప్రేమకు ఎలాంటి ప్రాధాన్యత ఉంటుంది?. “ మరల ఒకవేళ వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమాభిమానాలలో లీనమైపోయినచో ” మాకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమాభిమానాలున్నాయి అనివాగ్దానాలు చేస్తుంటారు. ఒకవేళ వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమలో లీనమైనచో “ వారు వాగ్ధానం చేస్తూనే ఉంటారు. ఆ తరువాత వేలాది సమాధులను, దర్గాలను పూజిస్తూనే ఉంటారు. ” చాలా దర్గాలున్నాయి. సమాధులున్నాయి. వాటి వద్దకు వీరు వెళ్ళుతుంటారు. ఫాతిహాలిస్తుంటారు. దుఆలు చేస్తుంటారు, సజ్దాలు చేస్తుంటారు. మరల ఇలా తెలిపారు. “ మదీనా తయ్యాబాకు వెళ్ళుతుంటారు, కాని అజ్మీర్‌కు మరియు ఇతర దర్గాల వద్దకు కూడ ఖాళి తల, చెప్పులు లేని కాళ్ళతో వెళ్ళు తుంటారు. పాక్ పటన్ దర్గాకు చెందిన కిటికి నుండి బయటికి రావడాన్నే మోక్షపు మార్గముగా భావిస్తుంటారు. కొందరు కొన్ని రకాల జండాలను నిలబెడుతుంటారు. మరొకరు మరొక రకమైన విధానాన్ని అనుసరిస్తుంటారు. వారి వారి ఉర్సులను, జాతరలను చూసినచో వీరు ఇస్లాంను ఎలా మార్చుతున్నారో అని ఒక స్వచ్ఛమైన విశ్వాసుడి మనస్సు కంపించి పోతుంది. ” భారత ఉపఖండం, భారతదేశం మరియు పాకిస్తాన్‌లో ఇలాంటివి చాలా ఎక్కువగా కనిపిస్తుంటాయి. “ ఒకవేళ అల్లాహ్ తాలాకు ఇస్లాం పట్ల పౌరషం లేకుండా ఉన్నచో, ఇన్నద్దీన ఇందల్లాహి ఇస్లాం (ఆలే ఇమ్రాన్:20) అనే వాక్యము దేవుని వాక్యము కానిచో, ఇన్నా నహ్‌నూ నజ్జల్నా వ ఇన్నా లహు లహీఫిజూన్ (హజర్ : 10) అని అల్లాహ్ తాలాయే తెల్పకుండా ఉన్నచో నేడు ఇస్లాం కనుమరుగు అయ్యేదనుటలో ఎలాంటి సంకోశం ఉండేదికాదు. కాని అల్లాహ్ తాలా తన ప్రతాపాన్ని చూపించాడు, అతని కరుణ మరియు రక్షణ వాగ్ధానం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రతి రూపాన్ని మరల అవతరింపజేయాలని, నేటి కాలంలో వారి ప్రవక్తృత్వాన్ని నూతనంగా పునరుద్ధరణ చేసి చూపాలని భావించాడు కావున అందుకే ఈ జమాఅత్‌ను అతడు స్థాపించాడు. నన్ను అవతారుడిగా, మహ్దిగా పంపాడు. ” (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 92, ఎడిషన్ 1984) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. నన్ను ఒక అవతార పురుషుడిగా, మహ్దిగా పంపడం జరిగింది. కావున మనలో మరియు అన్యులలో ఒక స్పష్టమైన మార్పును ఏర్పర్చుకొని చూపించినప్పుడే మన బాధ్యత మరియు మన బైఅత్ హక్కును చెల్లించిన వారము అవుతాము. దేవుని పట్ల ప్రేమను మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అమితమైన అభిమానపు ఉదాహరణలను నెలకొల్పవలెను.

మీ నోటిని జపములతో, స్మరణలతో మరియు దరూద్ షరీఫ్ పఠనములతో ఎల్లప్పుడు ఉచ్చరించునట్టుగా చూసుకొనుము. అనుచరుల విధానంను అనుసరించుము. వారు చూపినట్లుగా స్వచ్ఛతను, విధేయతను కల్పించుకొనుటకు ప్రయత్నించుము అని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు. “ అల్లాహ్ తాలాయే ఈ జమాఅత్‌ను స్థాపించి, దీని సత్యనిదర్శనం కోసం వందలాది సంకేతాలను బహిర్గతం చేయడంలోని ఆంతర్యమేమనగా ఈ జమాఅత్ కూడ అనుచరుల జమాఅత్‌ను పోలినట్లు ఉండవలెను. మరల ఉత్తమమైన ప్రథమ శతాబ్ధం తిరిగి రావలెను. ఎవరైతే ఈ జమాఅత్‌లో పాల్గొంటారో వారందరు ఆఖిరీనా మిన్‌హుంలో పాల్గొన్నవారగుదురు. అందుకే ఈ అబద్ధ ప్రయత్నాల వస్త్రాలను తొలిగించుకోండి. ” అహ్మదీయులు అసత్య కార్యకలాపాలను పూర్తిగా విడనాడవలెను. “ తమ పూర్తి ఏకాగ్రతను అల్లాహ్ తాలా వైపు కేంద్రీకరించవలెను. ఫైజే ఆవాజ్ ” అనగా దుర్బుద్ధి కల్గిన కాలం. “ .......శత్రువులు. ఇస్లాంపై మూడు కాలములు గడిచిపోయాయి. ఒకటి మొదటి మూడు శతాబ్ధాల కాలం. దాని తరువాత ఫైజే ఆవజ్ కాలం. ఈ కాలంను గూర్చియే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెలిపారు. లైసు మిన్ని వ లస్తూ మిన్‌హుం అనగా వారు నాకు చెందిన వారు కాదు. నేను వారికి చెందిన వాడను కాను. మూడవ కాలం మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలం. ఇది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంతో ముడిపడి యున్న కాలం. నిజానికి చెప్పదలచినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలముగానే చెప్పుకోవచ్చును. ఫైజే ఆవజ్‌ను గూర్చిన ప్రస్తావన ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పకపోయినా కూడ మన చేతిలో ఖుర్‌ఆన్ షరీఫ్ ఉన్నది. మరియు వా ఆఖరీనా మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం (అల్ జుమా:4) ఒక కాలం అనుచరుల నడవడికకు పూర్తి భిన్నముగా ఉన్నటు వంటి కాలం అని ఎంతో స్పష్టముగా తెల్పుచున్నది. ” అనగా వారి ఆచరణలు అనుచరులకు భిన్నముగా ఉండును. “ ఘటనలు కూడ మనకు ఈ వెయ్యి సంవత్సరాల కాలంలో ఇస్లాం ఎన్నో సమస్యలకు, కష్టాలకు గురి అయినట్లుగా తెల్పుచున్నది.” ధర్మం కలుషితం అవుతూనే ఉన్నది. “ కేవలం కొంత మంది తప్ప మిగిలిన వారందరు కూడ ఇస్లాంను వీడినారు. అనేక వర్గాలు వాటి అసలు పునాదుల నుండి కదిలిపోయాయి, దురాచారాలకు అలవాటు పడిపోయారు. ”

మరల ఇలా తెలిపారు. “ ఇస్లాం శుభములు అవతరించని కాలమంటూ లేదని నేను అంగీకరిస్తున్నాను. కాని ఈ మధ్య కాలంలో కూడ దైవ దాసులు, దైవ జనులు అవతరిస్తూనే వచ్చారు. నిజానికి వారి సంఖ్యను చూసినచో సన్మార్గము నుండి తప్పిపోయి ఇస్లాం నుండి దూరంగా వెళ్ళిపోయినా కోట్లాది ప్రజల ముందు చాలా తక్కువగా ఉన్నది. అందుకే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ప్రవక్తృత్వపు దృష్టితో ఆ కాలాన్ని చూశారు. ఆ కాలానికి ఫైజే ఆవజ్ అని పిలిచారు. కాని నేడు అల్లాహ్ తాలా సంకల్పించాడు. మరొక అసంఖ్యాకమైన వర్గాన్ని పుట్టించి వారిని అనుచరుల వర్గముగా పేర్కొన్నాడు. కాని అల్లాహ్ తాలా యొక్క సృష్టి ధర్మము మేరకు అతడు స్థాపించిన జమాఅతు ఒక క్రమబద్ధముగా అభివృద్ధిని కొనసాగిస్తూ వస్తుంది. కావున జమాఅత్ అభివృద్ధి కూడ ఒక క్రమబద్ధముగా మరియు పంటల వలే కొనసాగుతుంది. ” పంట పొలాలు నెమ్మది నెమ్మదిగా ఏదుగుతూ పరిపక్వతకు వచ్చినట్లుగా “ ఆ లక్ష్యాలు, ఉద్దేశాలు నేలలో విత్తబడిన ఒక బీజము వలే విత్తబడును. కావున ఈ జమాఅతు స్థాపన విషయంలో దేవుని ఆకాంక్ష నెరవేర్చునట్టి ప్రత్యేకతలు విశిష్టతలు కల్పించబడనంత వరకు ఆ లక్ష్యాలు, ఉద్దేశాలు పూర్తి కాజాలవు.

దేవుని ఏకేశ్వరత్వంను స్వీకరించుటలో కూడ ఒక ప్రత్యేకత ఉండవలెను. దేవునితో ఏర్పర్చుకునే అనుబంధంలో కూడ ఒక ప్రత్యేకత ఏర్పడాలి. దైవ స్మరణలో ఒక ప్రత్యేకత ఉండాలి. సోదర బాంధవ్య హక్కులను” అనగా మీ సోదరుల హక్కులను చెల్లించుటలో కూడ “ ఒక ప్రత్యేకత ఉండవలెను. ” (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 94-95, ఎడిషన్ 1984) ఇవి మన లక్ష్యాలు. వీటిని సాధించుటకు ప్రయత్నించవలెను. అప్పుడే మనం జమాఅతు అభివృద్ధి చెందడాన్ని చూడగలము.

మరల ఖుర్‌ఆన్ కరీంను ప్రత్యేక శ్రద్ధతో పారయణం చేయాలని, అర్థం

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

చేసుకుంటూ చదవాలని సూచిస్తూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. " గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఖుర్ఆన్ షరీఫ్ పూర్వపు గ్రంథాలపై, ప్రవక్తలపై ఉపకారం చేసింది. గాథల రూపంలో ఉన్నటు వంటి వారి బోధనలను వివేకవంతమైనవిగా పేర్కొన్నది. నేను మీకు నిజాన్ని తెల్పుచున్నాను. ఖుర్ఆన్ షరీఫ్‌ను పారాయణం చేయనంత వరకు ఏ వ్యక్తి కూడ ఆయా గాథల వలన, కథల వలన మోక్షమును పొందలేడు. ఎందుకనగా ఖుర్ఆన్ షరీఫ్ వైభవంను గూర్చి ఇన్నహు ల ఖౌలున్ ఫస్లున్ వ్వమా హువ బిల్ హజ్‌లి (త్తారీఖ్: 14-15) " అనగా నిశ్చయముగా ఇదొక తీర్మానబద్ధమైన గ్రంథము. ఇందులో ఏ మాత్రం అసందర్భ వాక్యములు లేవు. "అది గణితమును కల్గినది, అనుగ్రహమును కల్గినది, తేజస్సు కల్గినది, స్వస్థత చేకూర్చునది, కరుణాప్రపూర్ణమైనది. ఎవరైతే ఖుర్ఆన్ షరీఫ్‌ను పారాయణం చేస్తారో, వాటిని కథలుగా భావిస్తారో వారు ఖుర్ఆన్‌ను పారాయణం చేయలేదని, ఆ గ్రంథాన్ని అవమాన పరిచారని అర్థం. మన వ్యతిరేకులు మనలను వ్యతిరేకించుటలో ఎందుకు ఇంతగా ఉత్సాహంను చూపుతున్నారు?. ఎందుకనగా అల్లాహ్ తాలా తెల్పినట్లుగా ఖుర్ఆన్ షరీఫ్ పూర్తి తేజస్సును కల్గినది, వివేకంను, విజ్ఞానంను కల్గిన గ్రంథముగా నిరూపించాలను కుంటున్నాను. కాని వ్యతిరేకులు మాత్రం ఖుర్ఆన్ షరీఫ్ ఒక సాధారణ గాథల పుస్తకముగా నిరూపించుటకు ప్రయత్నిస్తున్నారు. ఈ చర్యను మేము ఏ మాత్రం తట్టుకోలేము. ఖుర్ఆన్ షరీఫ్ ఒక సజీవ మరియు తేజస్సు గల గ్రంథమని అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో నాకు తెల్పినాడు. అందుకే మేము వ్యతిరేకుల వ్యతిరేకతలను పట్టించుకోవడం లేదు. మొత్తానికి నేను నాతో అనుబంధాన్ని కల్గినటు వంటి వారికి పదే పదే ఈ అంశంను గూర్చి హితబోధ చేస్తున్నాను. నిజమైన దైవ స్వప్నాలను చూపించుటకే అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను స్థాపించాడు. "

అనగా నిజాయితిని బహిర్గతం చేయడానికి, వ్యక్తపర్చడానికి ఈ జమాఅతును స్థాపించాడు. ఖుర్ఆన్ కరీం ద్వారనే మనకు ఆ వాస్తవం తెలుస్తుంది. అందుకు కావలసిన అవగాహన, భావన మనకు ఖుర్ఆన్ ద్వారనే తెలుస్తాయి. " ఎందుకనగా ఖుర్ఆన్ లేకుండా అతని ఆచరణాత్మక జీవితంలో ఎలాంటి తేజస్సు, ప్రకాశవంతత జనించదు. సత్యాచరణల ద్వారనే ఇస్లాంయొక్క విశిష్టతలు బహిర్గతం కావాలని నేను ఆశిస్తున్నాను. అల్లాహ్ తాలా ఈ కార్యసిద్ధి కోసమే నన్ను అవతరింపజేశాడు. అందుకే ఖుర్ఆన్ షరీఫ్‌ను అధికముగా పఠించండి. కాని కేవలం ఒక గాథల రూపంలో గాకుండా ఒక తాత్వికంగా భావించి చదవవలెయును. " (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 155, ఎడిషన్ 1984) కావున ఖుర్ఆన్ అర్థాలు, భావాలు, విశ్లేషణలను నేర్చుకోవడం కోసం ప్రతి అహ్మదీయుడు ప్రయత్నించాలి.

మరల సత్కార్యములను ఆచరించుమని తెల్పుచూ, సత్కార్యం అనగా ఏమిటి? అని వివరిస్తూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో విశ్వాసంతో పాటుగా సత్కార్యములను కూడ పాటించుమని తెలిపాడు. ఒక్క ఆవగింజ అంత కల్మషం లేని పనినే సత్కార్యములు అంటారు. అవి ఏవి?." దొంగపనులు ఏవి?. " ప్రదర్శనకారి (మానవుడు ఇతరుల ముందు గొప్పతనం కోసం చేయు పనులు) ఆకాంక్ష (మానవుని మనస్సులో గల తీవ్ర ఆపేక్షణ) " అనగా నేను ఫలాన గొప్ప పనిని చేశాను. " మరల అన్ని రకాల దుష్టత్వములు, వాటి నుండి బహిర్గతం అయ్యే పాపములు. " ఇవన్నియు దొంగపనులు. " వీటి వలన మంచి పనులు కూడ నిష్ప్రయోజనంగా మారుతాయి. సత్కార్యములనగా దౌర్జన్యం, ఆపేక్షణ, ప్రదర్శనకారితనం, గర్వం, మానవ హక్కులను హరించివేయడం వంటివి ఏవియును లేనివి. ఏ విధముగానైతే మానవుడు సత్కార్యముల వలన ప్రళయదినమున కాపాడ బడుతాడో అదే విధముగా ఈ ప్రపంచంలో కూడ కాపాడబడుతాడు.

ఒకవేళ ఒక ఇంట్లో ఒక వ్యక్తి అయినా సత్కార్యములు చేయువాడు ఉన్నచో ఆ కుటుంబం మొత్తం కాపాడబడుతుంది.

గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఎప్పటి వరకైతే సత్కార్యములను ఆచరించడం జరుగదో అప్పటి వరకు విశ్వసించడం ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు. ఒక వైద్యుడు ఒక ఔషదాన్ని వ్రాసి ఇచ్చినచో దాని అర్థం ఆ ఔషదాన్ని తీసుకొని ఉపయోగించాలి. అంతేగాని వ్రాసి ఇచ్చిన చీటిని తీసుకొని దగ్గర పెట్టుకొని ఔషదమును వాడకుండా ఉన్నచో ఎలాంటి ప్రయోజనం చేకూరదు. " కావున మన పని ఏమిటనగా హుజూర్ (అ) గారి ఉపదేశాలను పాటించవలెను. ఇది చాలా ముఖ్యం. లేనిచో బైఅత్ చేసిన ఏలాంటి ప్రయోజనం ఉండదు.

మరల ఇలా తెలిపారు: " ఇప్పుడు మీరు ప్రాయశ్చిత్తం చేశారు. ఈ ప్రాయశ్చిత్తంతో మిమ్ములను మీరు ఎంతగా పరిశుభ్రం చేసుకున్నారు అని అల్లాహ్ తాలా తరువాత చూస్తాడు. నేటి కాలంలో నిష్టాపరత ద్వారా అల్లాహ్ తాలా వేరు చేసి చూడాలని అనుకుంటున్నాడు. చాలా మంది అల్లాహ్‌ను దూషిస్తుంటారు. తమ అంతరంగికాలను చూసుకోరు. మానవుని తన అంతర్గత దుష్టత్వముల వలనే అలా జరుగుతుంది. లేనిచో అల్లాహ్ తాలా చాలా దయాళువు, కరుణా ప్రపూర్ణుడు.

కొంత మందికి వారి పాపములను గూర్చిన అవగాహన ఉంటుంది. కొంత మందికి వారి పాపములను గూర్చిన అవగాహనయే ఉండదు. అందుకే అల్లాహ్ తాలా ఎల్లప్పుడు అస్తఘ్‌ఫార్‌లను పఠించమని ఆదేశిస్తున్నాడు. " మానవుడు ఎప్పుడు ఏ విధముగా మాట్లాడుతాడో తెలియదు. అదే పాపములో పరిగణించబడ వచ్చును. అందుకే అస్తఘ్‌ఫార్‌లను పఠిస్తుండాలి. " మానవుడు ప్రతి పాపం నుండి అది బహిర్గతమైనదైనను, అంతర్గతమైనదైనను, అతనికి అవగాహన యున్నదే అయినను, అవగాహనలేనిదే అయినను, అతని చేతుల ద్వారాగాని, కాళ్ళ ద్వారా గాని, నోటి ద్వారా గాని, ముక్కు ద్వారా గాని, చెవుల ద్వారా గాని, కన్నుల ద్వారా చేయబడిన పాపముల నుండి ప్రాయశ్చిత్తము చేసుకోవలెను. నేటి రోజులలో ఆదమ్ అలైహిస్సలాం దుఆను ఎక్కువగా పఠిస్తూ ఉండాలి. " హుజూర్ (అ) ఇలా తెలిపారు. ఆదమ్ అలైహిస్సలాం దుఆను చదవాలి. అది ఏ దుఆ?. " రబ్బనా జలమ్‌నా అన్‌ఫుసనా వ ఇన్ లం తఘ్‌ఫిర్‌లనా వ తర్‌హమ్‌నా లనకూనన్న మినల్ ఖాసిరీన్ (ఆరాఫ్: 24) ఈ దుఆ మొదటి రోజునే ఆమోదించబడింది. నిర్లక్ష్యముగా జీవితాన్ని జీవించకుము. ఎవరైతే నిర్లక్ష్యపు జీవితాన్ని జీవించరో వారు ఎలాంటి పెద్ద ప్రమాదానికి గురి కారు. ఏ కష్టము కూడ అనుమతి లేనిదే రాదు. నాకు ఈ దుఆను దైవవాణి ద్వారా నేర్పించడం జరిగింది. రబ్బి కుల్లి షైఇన్ ఖాదిముక రబ్బి ఫఅఫజ్‌ని వన్‌సుర్‌ని వర్‌హమ్‌ని " (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 274-276, ఎడిషన్ 1984) మరల ఇలా తెలిపారు. ఈ దుఆను కూడ అధికముగా చేస్తుండాలి.

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. " గుర్తుంచుకొనుము. ఆత్మ పరిశుభ్రత వలనే వివేకం పెరుగుతుంది. మానవుడు తన ఆత్మను ఎంతగా పరిశుభ్రము చేసుకుంటాడో అంతే స్థాయిలో అతని వివేకం కూడ పెరుగుతుంది. దేవదూతలు అతని ముందు నిలబడి అతనికి సహాయం చేస్తుంటారు.

కాని దుష్టత్వ జీవితమును జీవించు వారి మేదస్సులో తేజస్సు వెలుగొందదు. నిష్టాపరతను అవలంభించుము. దేవుడు నీకు తోడుగా ఉంటాడు. సత్యవంతునికి తోడుగా ఉండుము, ఫలితముగా నిష్టాపరత యొక్క వాస్తవికత నీకు తెలుస్తుంది. అవలంభించు భాగ్యము లభిస్తుంది. ఇదే మా ఆకాంక్ష. దీనినే మేము ప్రపంచంలో నెలకొలపాలని భావిస్తున్నాము. "

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 448, ఎడిషన్ 1984)

హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. " మన జమాఅతు సభ్యులు ఎల్లప్పుడు ఈ ఉపదేశాన్ని గుర్తుంచుకోవాలి. నేను తెల్పునట్టి ఈ విషయాన్ని ఎల్లప్పుడు దృష్టి యందుంచుకోవాలి. నాకు ఎప్పుడైనా ఏదైనా ఆలోచన వచ్చినచో ఈ ఆలోచనయే వస్తుంది. ప్రాపంచిక పరమైన సంబంధాలును చూసినచో కొందరు అందచందాలను చూసి మరి కొందరు కుటుంబాలనుగాని వారి సిరి సంపదలను చూసి గాని మరికొందరు వారి శక్తిసామర్థ్యములను చూసి ఏర్పర్చుకొంటారు. కాని అల్లాహ్ ఈ అంశాలను ఏ మాత్రం పట్టించుకోడు. అతడు ఎంతో స్పష్టముగా ఇలా తెలిపాడు: ఇన్న అక్రమకుం ఇందల్లాహి అత్‌ఖాకుం (అల్ హుజ్‌రాత్: 14) అనగా అల్లాహ్ తాలా దృష్టిలో నిష్టాపరుడే గౌరవనీయుడు, అభినందనీయుడు. కావున నేడు నిష్టాపరతను అవలంభించువారినే అల్లాహ్ తాలా కాపాడుతాడు. మిగిలిన వారిని నాశనం చేస్తాడు. ఇది చాలా ప్రమాదకరమైన అంశం. ఈ చోట ఇరువురు

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

నిలబడలేరు. అనగా నిష్కాపరుడు మరియు దుష్టుడు, అపవిత్రుడు. కావున నిష్కాపరుడు నిలబడాలి, దుష్టుడు నాశనం కావాలి. మొత్తానికి అల్లాహ్ తాలాకే ఈ విషయం పట్ల అనగా ఎవరు నిష్కాపరులు అనే అవగాహన ఉన్నది. కావున ఇదిచాలా భయంకరమైన స్థానం.

నిష్కాపరతను అవలంభించు మానవుడే అదృష్టవంతుడు. శపనార్థం పరిదిలోకి వచ్చేవాడు దురదృష్టవంతుడు. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 238-239, ఎడిషన్ 1984)

కావున ఎల్లప్పుడు తౌబహ్ మరియు అస్తగ్‌ఫారులు చేస్తుండాలి. అల్లాహ్ తాలా యొక్క అభయంలోకి వచ్చుటకు మరియు షైతాన్ నుండి కాపాడుకొనుటకు ప్రయత్నిస్తూ ఉండాలి.

మరల ఇలా తెలిపారు. " ఈ జమాఅత్‌లో చేరిన తరువాత మీ వ్యక్తిత్వం ప్రత్యేకముగా కనిపించాలి. మీరు ఒక క్రొత్త జీవితాన్ని జీవించు మానవుని వలే మారాలి. గతంలో ఉన్నట్లుగా మీరు ఉండకూడదు. దేవుని మార్గంలో మిమ్ములను మీరు మార్చుకోవడం వలన నిస్సహాయులు అవుతారని ఎన్నడు మీరు భావించకండి. మీకు చాలా మంది శత్రువులు పుట్టుకొస్తారని భావించకండి. అలా ఎన్నడు జరుగదు. దేవుని హస్తమును పట్టుకొను వాడు ఎన్నడు నిస్సహాయుడు కాడు. వారిపై ఎన్నడు చెడు రోజులు రావు. అల్లాహ్ ఒకరి స్నేహితుడు, సహాయకుడిగా నిలిచినచో ప్రపంచం మొత్తం అతనిని వ్యతిరేకించిన అతనికి ఏమి జరుగదు. విశ్వాసుడు కష్టాలకు గురైనను అతడు ఎన్నడు బాధపడడు. నిజానికి ఆ రోజుల అతనికి స్వర్గప్రాయ రోజులుగా మారుతాయి. దేవుని దూతలు అతనిని తల్లి వలే తమ ఒడిలోకి తీసుకుంటారు.

సారంశమేమనగా, అల్లాహ్‌యే వారి రక్షకుడిగా, సహాయకుడిగా నిలుస్తాడు. ఈ అల్లాహ్ ఎంత గొప్ప అల్లాహ్ అనగా అలా కుల్లి షైయిన్ ఖదీర్ ( బఖ్రహ్: 21) . అతడు సర్వజ్ఞుడు. అతడు సజీవంగా ఉంటాడు, శాశ్వతముగా ఉంటాడు. అలాంటి దేవుని చేతిని పట్టుకున్న వారికి ఏమైన ఇబ్బందులు ఎదురవుతాయా?. అలా ఎన్నడు జరుగదు. అల్లాహ్ తాలా తన నిజమైన భక్తులను అలాంటి సందర్భాలలో తప్పకుండా కాపాడుతాడు. ఆ దృశ్యాన్ని చూసి ప్రపంచం ఆశ్చర్యపోతుంది. మంటలో పడిన తరువాత కూడ హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ప్రాణాలతో బయటికి వచ్చారు. ఇది ప్రపంచానికి ఆశ్చర్యకరమైన అంశం కాదా?. ఒక భయంకరమైన తూఫాన్ నుండి హజ్రత్ నూహ్ అలైహిస్సలాం మరియు వారి మిత్రులు సురక్షితముగా బయట పడడం చిన్న పాటి విషయమా?. ఇలాంటి ఎన్నో దృశ్యాలు మన ముందున్నాయి. స్వయముగా అల్లాహ్ తాలా నేటి కాలంలో కూడ తన స్వహస్తాలతో ఎన్నో మహత్యములను చూపించాడు. చూడండి! నాపై హత్య మరియు రక్తపాతం సృష్టించు వ్యాజ్యాలు మోపబడ్డాయి. ఒక పెద్ద డాక్టర్ అతడు ఫాద్రి ఆ కుట్రలో భాగస్వామి అయినాడు. ఆర్యులు మరి కొందరు ముసల్మానులు అతనికి సహాయకులుగా నిలిచారు. కాని చివరికి ఏమైంది?. అల్లాహ్ తాలా మొదటి నుండి చెప్పినదే జరిగింది. " (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 263-264,ఎడిషన్ 1984) అనగా నన్ను నిరపరాదిగా ప్రకటించారు. అలా అల్లాహ్ తాలా హుజూర్ (అ)ను ఎంతో గౌరవముగా కాపాడినాడు.

అల్లాహ్ తాలా మనందరికి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలకు అనుగుణముగా, వారి ఆకాంక్షలకు అనుగుణముగా జీవితాలను జీవించు భాగ్యమును కల్పించుగాకా!. నిజానికి కూడ మనం మన జీవితాలలో ఒక పవిత్రమైన మార్పును తెచ్చుకొనువారము అవుదుము గాకా!. (ఆమీన్).

ఈ జల్సా రోజులలో ఖాదియాన్‌లో కూడ అదే విధముగా ప్రతి దేశంలో ఎక్కడైతే జల్సాలు నిర్వహించడం జరుగుతుందో, మరియు ఆయా జల్సాల్లో పాల్గొను వారందరు ప్రత్యేకించి దుఆలు చేస్తూ తమ సమయాన్ని గడుపుకోవాలి. అల్లాహ్ తాలా మనకు బైఅత్ హక్కును చెల్లించు భాగ్యమును కల్పించమని దుఆలు చేయాలి.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

అదే విధముగా ప్రపంచంలోని ప్రతి అహ్మదీయుడు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మనలను తీర్చిదిద్దాలని కోరుకున్నట్లుగా మరియు జమాఅత్ సభ్యుల పట్ల నమ్మకాన్ని కల్గినట్లుగా మనం ఉన్నామా లేదా అని పరిశీలించి చూసుకోవాలి. ఒకవేళ ఆ విధముగా లేనిచో అలా ఉండుటకు ఎల్లవేళల ప్రయత్నించాలి. దుఆలు చేస్తూనే ఉండాలి. అల్లాహ్ తాలా మనందరికి ఇందుకు అనుగ్రహాన్ని కల్పించుగాకా!.

ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించెదను. వారి జనాజ నమాజ్‌ను చదువించుతాను. ఒకటి ప్రత్యక్ష జనాజ. జనాజ వచ్చిందా?. ఈ ప్రత్యక్ష జనాజ ఫజల్ అహ్మద్ డోగర్ గారిది. వీరు యు.కే జామిఅ అహ్మదియ్యలో సేవకులుగా పని చేస్తున్నారు. వీరు చౌద్రీ అల్లాహ్ దత్తా డోగర్ గారి కుమారుడు. 21 డిసంబర్‌న 75 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.

మృతుడు వసియ్యత్ చేశారు. మృతుని జ్ఞాపకార్థం వారి శ్రీమతి ఉజ్మా ఫజల్ గారు మరియు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తేలు ఉన్నారు. 1992లో వీరు యు.కే కు వచ్చారు. ఆ తరువాత నుండి వారు తమ సేవలను అందిస్తూ వచ్చారు. మరల 1999లో వారు తమ జీవితాన్ని జమాఅత్‌కు అంకితం చేశారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా గారి ముందు జీవితాన్ని సమర్పించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు వారి విన్నపాన్ని ప్రేమతో స్వీకరించారు. చాలా కాలం వరకు వారికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారికి సేవ చేయు భాగ్యము లభించినది. ఆ తరువాత నేను వారిని యు.కే జామిఅలో నియమించాను. అక్కడ వీరు వివిధ రకాల సేవలను అందించారు. ఆ తరువాత వారిని గ్రంథాలయంలో ఇంచార్జ్‌గా నియమించారు. ఆ పదవిలోనే వారు కొనసాగుతూ తమ చివరి శ్వాస వరకు సేవలందించు భాగ్యాన్ని పొందారు.

యు.కేకు చెందిన జామిఅ అహ్మదియ్య గ్రంథాలయపు నిర్మాణంలో చాలా కీలక పాత్రను పోషించారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి కాలంలో ప్రచురించబడిన రివ్యూయూ ఆఫ్ రిలిజియన్ సంచికలన్నింటిని వారు స్కాన్ చేశారు. వాటిని అక్కడ భద్రపరిచారు. పత్రులను చేసినారు. రూహాని ఖజాయిన్‌కు చెందిన అసలైన పుటలను కూడ స్కాన్ చేశారు. వాటికి కూడ ప్రతులను తయారు చేశారు. వారి పిల్లలు ఇలా తెలిపారు. వారి పిల్లలు ఎల్లప్పుడు ఖిలాఫత్ అహ్మదియ్యత్‌తో అనుసంధానంగా ఉండాలని, విధేయులుగా కొనసాగాలని వారి తండ్రికి చాలా కోరిక ఉండేది. మరల ఇలా తెలిపారు. జమాఅత్‌కు సేవనుండి మానవుడు ఎప్పుడు విరమణ పొందలేడు. జీవితాన్ని అంకితం చేయడమనగా చివరి శ్వాస వరకు బాధ్యతలను నెరవేర్చడం. చివరి క్షణాల వరకు సేవ చేయు భాగ్యము లభించాలని నన్ను కూడ దుఆ చేయమని కోరేవారు. వారి ఈ కోరిక నెరవేరింది. ఆసుపత్రికి వెళ్ళడానికి రెండు రోజుల ముందు వరకు కూడ వీరు సేవలందించారు. గ్రంథాలయానికి వెళ్ళారు, సేవలందించారు.

జామిఅలో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న హాఫిజ్ మష్హూద్ గారు ఇలా వ్రాసారు. ఫజల్ డోగర్ గారి వ్యక్తిత్వంను గూర్చి ఒకవేళ చెప్పదలచినచో వారు ఖిలాఫత్ యొక్క స్వచ్ఛమైన విధేయులు, ప్రాణాలను కూడ అర్పించుటకు సిద్ధముగా ఉండేవారు. ఇందులో ఎలాంటి ఆడంబరాలు లేవు. మరల ఇలా తెలిపారు. ఫజల్ డోగర్ గారు నిజమైన జీవిత సమర్పితులు. జామిఅ అహ్మదియ్య గ్రంథాలయాన్ని ఎల్లప్పుడు తమ పిల్లలను నవరించినట్లుగా, తీర్చిదిద్దినట్లుగా అందంగా అలంకరించేవారు. పాత పత్రాలను తీసుకొచ్చి వాటిని స్కానింగ్ చేసేవారు. వాటిని అందమైన సంపుటలుగా అమర్చి గ్రంథాలయాన్ని సుందరముగా తీర్చి దిద్దేవారు. నిస్సందేహముగా వారి ఆసాధారణమైన కృషి వలనే నేడు జామిఅ అహ్మదియ్య యొక్క గ్రంథాలయంలో 25వేలకు పైబడిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. నిజానికి వనరులు చాలా తక్కువగా ఉన్నాయి.


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్అర్రాబేహ్ రహ్మ గారు కూడ ఒక జుమా ప్రసంగంలో మా తండ్రిగారైన హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా మన్సూర్ అహ్మద్ గారి మృతిని గూర్చి ప్రస్తావించుతూ వీరిని గూర్చి కూడ ప్రస్తావించారు. వీరికి కృతజ్ఞతలు తెలిపారు. వీరి సేవలను కొనియాడారు.

వీరు ప్రతి సంవత్సరం జల్సా డ్యూటీలు చేసేవారు. నాతో పాటు కూడ వీరు రబ్వాలో జల్సా డ్యూటీలు చేసేవారు. వారు రాత్రింభవళ్ళు చాలా కష్టపడుతూ సేవలు అందించడాన్ని నేను చూశాను. ఏ మాత్రం చింతించేవారు కాదు.

వారి అల్లుడు షాహిద్ ఎక్బాల్ గారు ప్రస్తుతం స్విజర్లాండ్‌లో ఖుద్దాముల్ అహ్మదియ్యా సదర్‌గా కొనసాగుచున్నారు. లేదా కొనసాగారు. వారు ఇలా తెలిపారు. వారితో ఎప్పుడు మాట్లాడినా కూడ ముందుగా నమాజ్‌లు చేశారా? లేదా? అని అడిగేవారు. నమాజ్‌లను గూర్చి ప్రత్యేకముగా శ్రద్ధను తీసుకునేవారు. నమాజ్‌లు చదవాలని పదే పదే సూచించేవారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా!, వారిని కరుణించుగాకా!, వారి సంతానానికి కూడ జమాఅత్‌తో మరియు ఖిలాఫత్‌తో ఎల్లప్పుడు ముడిపడి ఉండు భాగ్యాన్ని కల్పించుగాకా!.

రెండవ జనాజ పరోక్షమైనది. ఈ జనాజ మలిక్ మన్సూర్ అహ్మద్ ఉమర్ గారిది. వీరు రబ్వాలో మురబ్బి సిల్‌సిలాగా కొనసాగుచున్నారు. కొన్ని రోజుల క్రితమే 80 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. 1970లో వీరు జామిఅలో ఉత్తీర్ణతను సాధించారు. ఆ తరువాత వీరు అరబి ఫాజిల్ పరిక్షలో కూడ ఉత్తీర్ణులైనారు. 1971 నుండి 73 వరకు వీరు నమల్ విశ్వవిద్యాలయం ఇస్లాబాద్‌లో జర్మని భాషలో డిప్లమా చేశారు. ముందుగా పాకిస్తాన్‌లో అనేక చోట్ల వీరి నియామకం జరిగింది. ఆ తరువాత 1974లో వీరిని ఒక ముబల్లిఘ్‌గా జర్మనీకి పంపించారు. అక్కడ వీరు సుమారు 18 నెలల పాటు సేవలందించారు. అక్కడి నుండి తిరిగి వచ్చిన తరువాత పాకిస్తాన్‌లోనే అనేక ప్రాంతాలలో వారు మురబ్బిగా కొనసాగించారు. మరల అక్టోబర్ 1983లో వీరిని జర్మనీకి పంపించారు. అక్కడ వీరు 1986 వరకు అమీర్ మరియు మిష్నరీ ఇంచార్జ్‌గా సేవలందించు భాగ్యమును పొందారు. ఈ మధ్య కాలంలో వీరు జర్మనీకి వచ్చేవారికి జర్మనీ భాషను నేర్పించేవారు. వారికి సహాయం అందించేవారు. వివాహ సంబంధాల శాఖలో కూడ సేవలందించారు. జర్మనీ భాషలో జామిఅలో పాఠాలు నేర్పించేవారు. సుమారు 46 సంవత్సరాల పాటు వీరు జీవిత సమర్పితులుగా సేవలంధించు భాగ్యాన్ని పొందారు. వీరి ఒక కుమార్తే ఫాయిజా రయీస్ గారు, జాపాన్ మిష్నరీ ఇంచార్జ్ అయినా అనీస్ రయీస్ గారి శ్రీమతి. వీరి ఒక కుమారుడు సబాహుల్ జఫర్ మలిక్ గారు కూడ మురబ్బి సిల్‌సిలాగా కొనసాగుతున్నారు. వీరికి ఇంకా సంతానం ఉన్నది. అల్లాహ్ తాలా వీరిని కూడ మన్నించుగాకా!, వీరి పట్ల కూడ దయా, కరుణలతో వ్యవహరించుగాకా!.

మూడవ ప్రస్తావన ఈసా జౌఫ్ గారిది. వీరు గేంబియాకు చెందిన ముఅల్లిమ్ సిల్‌సిలా గారు. వీరిది కూడ పరోక్ష జనాజ నమాజ్‌యే. కొన్ని రోజుల క్రితం ఈ డిసంబర్ మాసంలోనే 61 సంవత్సరాల వయస్సులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అక్కడి నాయబ్ అమీర్ ముబల్లిఘ్ ఇంచార్జ్ గారు ఈ విధముగా వ్రాసారు. వీరు ఎంతో సఫలీకృత ముబల్లిఘ్‌లు. జామిఅ నుండి ఉత్తీర్ణత సాధించకున్నా కూడ జమాఅత్ పట్ల అంకిత భావంతో ఉండేవారు. ఒక సైనికుడి వలే ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సైనికులలో ఒక చిన్న స్థాయి సైనికుడిగా చెప్పుకునేవారు. జమాఅత్ వారికి ఏ బాధ్యతను అప్పగించినా కూడ దానిని పూర్తిగా నిర్వర్తించేవారు. జల్సా మరియు ఇతర జమాఅత్ కార్యక్రమాలలో వారు ఎల్లప్పుడు తమ జమాఅత్ సభ్యులతో ఉండేవారు. వారి ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చేవారు. వారికి శిక్షణలు ఇచ్చేవారు. వారే స్వయముగా ఇలా తెలిపారు. వారు పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల త్యాగాలను ఈర్ష్యాతో చూసేవారు. ఎల్లప్పుడు వారి కోసం దుఆలు చేసేవారు. వారిని గౌరవించేవారు. ఖిలాఫత్ పట్ల ప్రత్యేకమైన అభిమానం ఉండేది. దుఆల కోసం లేఖలు వ్రాసేవారు. వారికి సమాధానాలు అందగా వాటిని గూర్చి గొప్పగా, ప్రేమగా చెప్పుకునేవారు. ఖిలాఫత్ పట్ల అభిమానాన్ని వారు వారి పిల్లలో కూడ పెంచారు. వర్తమాన ఖలీఫాకు లేఖలు వ్రాయాలని వారు తమ పిల్లలకు కూడ సూచించేవారు.

సయ్యద్ సయిాద్ గారు మురబ్బి సిల్‌సిలా ఇలా వ్రాసారు. వీరు కూడ గేంబియాలో ఉండేవారు. ప్రస్తుతం వీరు సేరలేవన్‌లో ఉంటున్నారు. వారు ఇలా తెల్పుచున్నారు. వీరు సేనిగాల్‌లో జన్మించారు. ఆ తరువాత వీరు విద్యాభ్యాసంను పూర్తి చేసుకోని ఉద్యోగం కోసం గేంబియాకు వచ్చారు. నాసిర్ అహ్మదియ్య సేకండరీ స్కూల్‌లో ఫ్రెంచ్ భాష పండితులుగా వీరు సేవలందించారు. ఆ మధ్య కాలంలోనే వీరు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఆ తరువాత స్వచ్ఛత, విధేయతలో చాలా ముందుకు వెళ్ళారు. 1997లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్అర్రాబేహ్ రహ్మహుల్లాహ్ గారి ఆదేశాల మేరకు సెంట్రల్ స్టాఫ్ మొత్తం గేంబియాను వదిలి వెళ్ళిపోయింది. ఆ సమయంలో వీరిని నాసిర్ అహ్మదియ్యా సెకండరీ స్కూల్‌కు ప్రిన్సిపల్‌గా నియమించారు. ఈ పదవిలో కూడ వారు ఎంతో గొప్పగా సేవలందించారు. ఆ తరువాత వారిని ఆ ప్రాంత మిష్నరీగా నియమించడ జరిగింది. అలా వారు చివరి క్షణాల వరకు ఆ పదవిలోనే సేవలందిస్తూ వచ్చారు.

ఈసా జోఫ్ గారి వలన చాలా మంది అహ్మదీయ్యత్‌ను స్వీకరించు భాగ్యాన్ని పొందారు. వీరికి ధార్మిక పరిజ్ఞానం చాలా అధికముగా ఉండేది. వారు స్వయముగా పఠనం చేసి విజ్ఞానాన్ని పొందారు. అహ్మదీయేతరులతో కూడ వీరికి చాలా మంచి సంబంధాలు ఉండేవి. అందుకే ఆ ప్రాంత అధిక చీఫ్‌లు , ఇమాంలు వీరిని గౌరవించేవారు. ఒకవేళ ఎవరైన అహ్మదియ్యత్‌కు వ్యతిరేకముగా ఏదైన కార్యక్రమాలు, అల్లరులు అలజడులు చేపట్టాలని చూసినచో కొన్ని సందర్భాలలో ఈ సద్భావన కల్గిన వారు అల్లరి మూకలకు అడ్డుగా వచ్చేవారు. నిలబడేవారు. ఫలితముగా వ్యతిరేకులు ఏమి చేయలేక వెనుతిరుగేవారు.

మరల వారు ఇలా వ్రాసారు. వారి మరొక ప్రత్యేకత ఏమిటనగా వారు విజ్ఞానవంతులు. వారు చాలా అధికముగా పుస్తక పఠనం చేసేవారు. జమాఅతు లిటరేచర్‌ల పట్ల చాలా ఎక్కువ అవగాహన ఉన్నది. జల్సా సాలానలో వారికి అనేక సార్లు ఉపన్యసించు అవకాశం కూడ దక్కింది. అదే విధముగా జమాఅతు సంచికలలో కూడ వారి అనేక అంశాలు వ్యాసాలుగా ప్రచురితమయ్యేవి. వినయం, విధేయత వారి ప్రత్యేకతలు. వారు సలహాలు ఇచ్చేవారు. ముఖ్యమైన అంశాలలో వారిని కూడ సలహా మండలిలో ఆహ్వానించేవారు. వారి సలహాలు చాలా ఎక్కువగా ప్రయోజనాన్ని కల్గించేవి. తహజ్జుద్ సల్పేవారు. దుఆలు చేసేవారు. చాలా ఎక్కువగా వారికి సత్య స్వప్నాలు వచ్చేవి. ఎప్పుడైన ఎవరైన వారితో దుఆ చేయమని కోరినచో ముందుగా వర్తమాన ఖలీఫా గారికి లేఖ వ్రాయుము, ఆ తరువాత స్వయముగా నీవు కూడ దుఆలు చేయుము అని సలహాలు ఇచ్చేవారు.

మరల గేంబియాకు చెందిన ముబల్లిఘ్ మస్‌వూద్ గారు ఇలా వ్రాసారు. వారికి ప్రచారం చేయడం చాలా ఇష్టం, ఎన్నో గంటల పాటు ప్రయాణం చేసి సుదూర ప్రాంతపు ప్రజల వద్దకు వెళ్ళేవారు. ఎంతో పవిత్రమైన మనస్థత్వం గలవారు. ఎల్లప్పుడు చిరునవ్వు చిందించేవారు. సంతోషమైన, బాధ అయినా, అనారోగ్యమైన మరేదైన సమస్య వచ్చినా ఎల్లప్పుడు వారి ముఖము చిరునవ్వుతోనే కనిపిస్తుండేది. ప్రతి ఒక్కరితో చిరునవ్వుచిందిస్తూ కలిసేవారు. ప్రతి ఒక్కరితోవారు ఎంతటి అభిమానంతో, ఉత్సాహంతో కలిసేవారనగా వారిని కలిసే ప్రతి ఒక్కరు నాపై వారికి చాలా ప్రేమ ఉన్నది అని భావించేవారు. చాలా దయాగుణం, సున్నిత స్వభావం, కరుణను కల్గినవారు. ఎన్నడు ఎవరిని గూర్చి చెడుగా మాట్లాడేవారు కాదు. మరొకరి విషయంలో తల దూర్చేవారు కారు. తమ అధికారుల పట్ల పూర్తి విధేయతను ప్రదర్శించేవారు. తమతో పాటు పని చేసేవారి మంచి చెడులు చూసుకునేవారు. వారిని ప్రోత్సహించేవారు, వారిని గూర్చి ఎప్పుడు తెలుసుకున్నా కూడ విరామ సమయంలో వారు ప్రచారం కోసం బయటికి వెళ్ళినట్లుగానే తెలుస్తుంది. వాట్సప్ స్టేటస్‌లో ఖుర్ఆన్ సూక్తులను, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి హదీస్‌లను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాల ప్రచార మరియు శిక్షణ పోస్టులను క్రమం తప్పకుండా పోస్ట్ చేసేవారు. ఖలీఫాల ఫోటోలను కూడ ప్రతి రోజు స్టేటస్‌లో పెట్టేవారు. అహ్మదీయులకు మరియు అహ్మదీయేతరులకు కూడ పంపించేవారు. ప్రచారం పట్ల చాలా ఉత్సాహాన్ని కల్గియుండేవారు. అల్లాహ్ తాలా వీరిని మన్నించుగాకా!, వీరిపై కరుణను కురిపించు గాకా!. వీరి సంతానానికి కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!. ఆమీన్.

నేను ముందుగా తెల్పినట్లుగా జుమా నమాజ్ తరువాత వారందరి జనాజ నమాజ్‌లను చదవించుతాను. ఇన్షా అల్లాహ్.

(1వ పేజి తరువాత చదువుము)

సేవకులు మరియు వివిధ శాఖల పర్యవేక్షణ కార్యక్రమము:-

దివి 19 డిసంబర్ 2022 సోమవారం రోజున ఉదయం 10:45 నిమిషాలకు జల్సా ప్రాంగణమైన బుస్తానే అహ్మద్‌లో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రతినిధిగా గౌ॥ ముహమ్మద్ ఇనాం ఘోరీ సాహెబ్ నాజిర్ ఆలా మరియు అమీరే జమాఅత్ ఖాదియాన్ గారి అధ్యక్షతలో ఈ పర్యవేక్షణ కార్యక్రమము ప్రారంభించడం జరిగింది. హుజూర్ అన్వర్ గారి ప్రతినిధి బుస్తానే అహ్మద్‌కు చేరుకోగా వారిని అహ్‌లన్ వ్వ సహ్‌లన్ వ్వ మర్‌హబా అనే నినాదాలతో సేవకులందరు ఎంతో గొప్పగా ఆహ్వానించారు, స్వాగతించారు. వారు ముందుగా జల్సా సాలానకు చెందిన వివిధ శాఖల బ్యానర్ల క్రింద నిలబడి ఉన్నటు వంటి నిర్వాహకులు, ఉప నిర్వహాకులు, సేవకులను కలుసి, వారితో కరచాలనం చేశారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ గారి ప్రతినిధి మహిళల ప్రాంగణంలోకి కూడ వెళ్ళి వచ్చారు. ఈ కార్యక్రమము ఖుర్ఆన్ కరీం పారాయణంతో ప్రారంభం కాగా, హుమాయుం కబీర్ విద్యార్థి జామిఅ అహ్మదియ్య ఖాదియాన్ గారు ఆయా పారాయణపు అనువాదంను వినిపించారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ గారి ప్రతినిధి ప్రసంగించారు. ప్రతినిధి గారు ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా దయానుగ్రహాల వలన మరొకసారి మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథులను ఆహ్వానించుటకు సిద్ధముగా ఉన్నాము. ఇది ఏదేని ఒక సాధారణ సమావేశం కాదు. అల్లాహ్ తాలా నిశ్చయంతో కూడిన ఒక అసాధారణమైన జల్సా. ఈ కారణం చేత దీనికి ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉన్నది. ఈ జల్సా మసీహ్ మౌవూద్ గారి జన్మస్థలమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో నిర్వహించబడుతుంది. ఈ జల్సా చివరి రోజు చివరి సమావేశంలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కూడ జల్సాలో పాల్గొన్న సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ ప్రసంగం ప్రపంచం మొత్తం ప్రత్యక్షంగా ప్రసారం చేయబడుతుంది. ఈ విధముగా ఒక జల్సా ఒక అంతర్జాతీయ్య స్థాయి జల్సా స్థానమును కల్గి యుంటుంది. వాటితో పాటు హజ్రత్ మసీహ్ మౌవూద్ గారి జన్మస్థలం మరియు పెరిగిన నగరం కావున ప్రపంచ ప్రజలందరు ఈ జల్సాలో ఎంతో ఉత్సాహంతో, స్వచ్ఛతతో పాల్గొంటారు. హుజూర్ అన్వర్ గారి ప్రతినిధి ఇలా తెలిపారు. ఈ జల్సా నిర్వాహణలను మూడు భాగాలలో విభజించడం జరిగింది. (1) అతిథులకు తగిన వసతి గృహాల ఏర్పాట్లు మరియు ఆతిథ్య ఏర్పాట్లతో కూడిన శాఖ. (2) రెండవ శాఖ జల్సా ప్రాంగణం, సభావేదికల ఏర్పాట్ల శాఖ. ఇందులో జల్సా ఏర్పాట్లతో పాటుగా నమాజ్‌లకు కావాలసిన ఏర్పాట్లు కూడ చేయడం జరుగుతుంది. (3) మూడవది మానవ సేవా శాఖ. హుజూర్ అన్వర్ ప్రతినిధి గారు ఇలా అన్నారు. సేవకులందరు ఎంతో బాధ్యతతో ఈ సేవాకార్యక్రమాలను నిర్వహిస్తారని విశ్వసించుతున్నాము. ఎలాంటి ఫిర్యాదుకు అవకాశంను కల్పించరని కూడ భావిస్తున్నాము. మరల వారు సేవకులందరిని నమాజ్‌లను క్రమం తప్పకుండా సలపాలని, దుఆలు చేయాలని ప్రత్యేకముగా సూచించారు. మరల ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా కేవలం తన అనుగ్రహంతో మన బలహీనతలను కప్పిపుచ్చుతూ ఈ జల్సాను విజయవంతం మరియు శుభప్రదం చేయుగాకా!. ఆ తరువాత వారు జల్సా సాలానను గూర్చి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి కొన్ని ఉపదేశాలను కూడ వినిపించారు. తమ ప్రసంగం చివరిలో ఇలా అన్నారు. దైవ నామస్మరణ, దుఆలపై ప్రత్యేకించ శ్రద్ధను కపబర్చవలెను. సామూహికముగా నమాజ్‌లను సల్పుటకు ప్రాధాన్యతనివ్వవలెను. 11:30 నిమిషాలకు ఈ కార్యక్రమం దుఆతో ముగింపుకు చేరుకున్నది.

**దివి: 23 డిసంబర్ 2022 శుక్రవారం.**

**మొదటి రోజునాటి ప్రారంభ కార్యక్రమం:-**

అతిథులు ఉదయం వేళ త్వరత్వరగానే జల్సా ప్రాంగణంలోకి చేరుకొని కూర్చున్నారు. నోటిలో దుఆలు చదువుచున్నారు. విశ్వాసపు ఉత్సాహంతో నినాదాలు చేస్తూ అల్లాహ్ అక్బర్ అని పలుకుచున్నారు. ఈ దృశ్యం ఎంతో విశ్వాసభరితముగా కన్నుల విందుగా కనిపించసాగింది.

**పతాక ఆవిష్కరణ:-**

జమాఅతు సాంప్రదాయం ప్రకారం కర్రతో ఎంతో అందముగా తయారు చేయబడిన ఒక బాక్సులో అహ్మదియ్య జమాఅతు పతాకంను యువకులు కాపాలాగా వస్తూ జల్సా ప్రాంగణంలోకి తీసుకవచ్చారు. గౌ॥ ముహమ్మద్ కరీమొద్దీన్ షాహిద్, సదరు అంజుమను అహ్మదియ్య ఖాదియాను అధ్యక్షులు ఉదయం 10:00 గం॥లకు అహ్మదియ్య పతాకంను ఎగరవేశారు. ఆ తరువాత సామూహిక దుఆ చేయించారు. అహ్మదియ్య పతాకం నింగిలోకి ఎగరవేస్తుండగా సభా వేదిక నుండి రబ్బనా తఖబ్బల్ మిన్నా ఇన్నక అంత స్సమిఉల్ అలీమ్ వ తుబ్ అలైనా ఇన్నక అంత త్తవ్వాబుర్రహీం అనే దుఆను గట్టిగట్టిగా సభికులు ఉచ్చరించసాగారు. ఆ తరువాత వేదికపై నుండి ఉత్సాహ భరితంగా నినాదాలు చేయగా, సభికులు కూడ అంతే ఉత్సాహంగా సమాధానాలు ఇచ్చారు.

**ప్రారంభోత్సవ కార్యక్రమం:-**

ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌ॥ ముహమ్మద్ కరీమొద్దీన్ షాహిద్ సదరు అంజుమను అహ్మదియ్య ఖాదియాను అధ్యక్షుల వారు అధ్యక్షతను వహించారు. ఖుర్ఆన్ కరీం పారాయణం ను తారీఖ్ అహ్మద్ లోన్ కశ్మీర్ గారు చేయగా, అట్టి సూక్తులకు అనగా అస్సఫ్‌కు చెందిన 7 నుండి 10వ సూక్తి వరకు ఉర్దూ అనువాదంను మౌల్వీ సయ్యద్ కలీమొద్దీన్ గారు ఖాజి సిల్‌సిలా నజామత్ దారుల్ ఖజా ఖాదియాన్ గారు చదివి వినిపించారు.

ఆ తరువాత ముహమ్మద్ కరీమొద్దీన్ షాహిద్ సదరు అంజుమను అహ్మదియ్య అధ్యక్షుల వారు ఆధ్యక్ష ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో వారు ఇలా తెలిపారు. నేడు మనం 127వ జల్సా సాలానను ఖాదియాన్‌లో నిర్వహించుకొనుటకు ఇక్కడ ఏకమయ్యాము. ఈ జల్సాను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు 1891లో దైవాదేశాల మేరకు ప్రారంభించారు. మన జల్సా సాలాన ప్రాపంచిక జాతరలు మరియు సమావేశాల వంటిది కాదు. సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జల్సా సాలాన యొక్క ముఖ్యోద్దేశమును మరియు లక్ష్యయాలను గూర్చి తెల్పుచూ ఇలా అన్నారు.

నేడు మనం ఏ లక్ష్యసాధన కోసం ఇక్కడ ఏకమై ఉన్నాయో దానిని గూర్చి అందరికి తెలుసు. అనగా తమ ధార్మిక విజ్ఞానాన్ని, మరియు అవగాహనను పెంచుకోవడం కోసం, తమ ఆధ్యాత్మిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసం, నిష్టాపరతలో ప్రగతిని సాధించడం కోసం, పరస్పర ప్రేమాభిమానాలను, సత్సంబంధాలను పెంచుకోవడం కోసం, అల్లాహ్ హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లించడం కోసం మనం ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. ఇస్లాం వ్యాప్తి కోసం, ఇస్లాం ప్రచారం చేయడం కోసం తమకు తాము ఎల్లప్పుడు సిద్ధముగా ఉండాలి. ఆపై ఆచరణాత్మకముగా నెరవేర్చిచూపాలి. ఇవి ఆ లక్ష్యాలు. వీటిని సాధించుకోవడం కోసమే జల్సాను నిర్వహించడం జరుగుతుంది. వాటిని సాధించుకోవడం కోసమే మనం అందరం ఇక్కడ ఏకమైయ్యాము.

కావున ఈ జల్సాల ఉద్దేశం ఏ మాత్రం ప్రాపంచిక ఉద్దేశం కాదు. నిజానికి మనం నేటి కాలంలో తమను తాము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియమైన దాసుని బైఅత్ చేశాము. ఆపై తమ మరియు తమ వారసుల సంస్కరణకు ప్రతిజ్ఞ చేశాము. ఇందుకోసం తమను తాము అర్పించుకున్నాము. మొత్తం మానవ జాతి సంస్కరణ, ప్రపంచాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పాదాల చెంతకు తీసుకరావడం అదే విధముగా అల్లాహ్ తాలా యొక్క ఏకేశ్వరత్వంను స్థాపించడం వంటి వాగ్దానాలు చేశాము.

గౌ॥ అధ్యక్షుల వారు సమావేశం చివరిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ క్రింది ఉపదేశాలను చదివి తమ అధ్యక్ష ప్రసంగాన్ని ముగిస్తున్నట్లుగా తెలిపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

" ఈ దైవాదేశపు జల్సాలో పాల్గొనడం కోసం ప్రయాణం చేయు ప్రతి వ్యక్తికి తోడుగా అల్లాహ్ తాలా ఉండుగాకా!, వారికి ఉత్తమ ప్రతిఫలములను అనుగ్రహించుగాకా!, వారిని కరుణించుగాకా!, వారి సమస్యలను, వారి ఆందోళన స్థితులను దూరం చేసి వారికి సులువు చేయుగాకా!, వారి బాధలను, దు:ఖాలను దూరం చేయుగాకా!, వారికి అన్ని బాధల నుండి విముక్తిని కల్గించుగాకా!, వారి లక్ష్య సాధనపు మార్గాలను వారిపై తెరువుగాకా!, ప్రళయదినమున అతని దయానుగ్రహాలు కురుయునట్టి తన దాసులతో వీరిని కూడ సజీవులను చేయుగాకా!, వీరి ప్రయాణం చివరిలో వీరికి తోడుగా వీరి ఖలీఫా ఉండుగాకా!. ఓ అల్లాహ్! ఓ దుఆలను స్వీకరించువాడా! అనుగ్రహించువాడా!, ఓ కరుణామయుడా!, ఓ ఆపద్బాందవుడా! మా దుఆలన్నింటిని స్వీకరించుము. మాకు మా వ్యతిరేకులపై స్పష్టమైన సంకేతాల ద్వారా ఆధిపత్యాన్ని అనుగ్రహించుము. సర్వశక్తిసామర్థ్యములు నీకే ఉన్నాయి. ఆమీన్ సుమ్మఆమీన్

(ఇష్తిహార్ 7 డిసంబర్ 1892, మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 361 ఎడిషన్ 2019)

(తదుపరి సంచికలో)

**సెప్టెంబర్ 26, 2022 (సోమవారం)**

ఈ రోజు జమాఅత్ అహ్మదియ్య అమెరికా చరిత్రలో అత్యంత చారిత్రాత్మక మైన, ఎంతో ప్రతీష్టాత్మకమైన శుభదినం. హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అమెరికా కొరకు 5వసారి తమ పర్యటనను ప్రారంభించారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 16 జూన్ నుండి 24 జూన్ 2008లో మొదటి సారి అమెరికాను పర్యటించారు. ఆ తరువాత నాలుగు సంవత్సరాలకు అనగా 2012లో అమెరికాను పర్యటించారు. ఈ సారి హుజూర్ అన్వర్ అమెరికాలో జూన్ 16 నుండి జులై 3వ తేది వరకు ఉ న్నారు. ఈ పర్యటన మధ్యలోనే హుజూర్ అన్వర్ గారు 27 జూన్ 2012న కెపిటల్ హిల్‌లో ఒక చారిత్రాత్మక ప్రసంగం చేశారు.

ఆ తరువాత తదుపరి సంవత్సరమే అనగా 2013లో హుజూర్ అన్వర్ మూడవ సారి అమెరికాకు చెందిన పశ్చిమ ప్రాంతాలను లాస్ ఏంజీల్ ను పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా హుజూర్ అన్వర్ గారు మే 4 నుండి మే 15 వరకు బస చేశారు. ఈ మధ్య కాలంలో అనేక కార్యక్రమాలను నిర్వహించారు. మరల 2018లో హుజూర్ అన్వర్ నాలుగవ సారి అమెరికాను పర్యటించారు. ఈ పర్యటనలో హుజూర్ అన్వర్ అక్టోబర్ 15 నుండి నవంబర్ 5వ తేది వరకు అక్కడే బస చేశారు. ఈ పర్యటణలో భాగంగానే హుజూర్ అన్వర్ గారు 2 నుండి 3 రోజుల కొరకు గోయిటేమాలాను కూడ పర్యటించారు.

నేడు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 5వ సారి తమ అమెరికా పర్యటనను జియాన్ నగరం నుండి ఎంతో శుభప్రదముగా ప్రారంభించారు.

**లండన్ నుండి అమెరికా కొరకు ప్రయాణం:-**

సెప్టెంబర్ 26వ తేది సోమవారం రోజున ఒంటిగంటకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ గృహము నుండి బయటికి వచ్చారు. హుజూర్ అన్వర్‌కు వీడ్కోలు పలకడానికి జమాఅత్ సభ్యులైన పురుషులు, మహిళలు ఏకమైయ్యారు. హుజూర్ అన్వర్ దుఆ చేయించారు, ఆ తరువాత తమ చేతిని పైకి ఎత్తి అందరికి అస్సలాము అలైకుం తెలిపారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ విమానాశ్రయానికి బయలుదేరినారు. సుమారు 1:45 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు హెథ్రో విమానాశ్రయానికి చేరుకోని, ప్రత్యేకలాంజ్‌లో కూర్చున్నారు.

హుజూర్ అన్వర్ గారు రావడానికి ముందే ఒక ప్రత్యేక ఏర్పాటు ద్వారా సమాగ్రిని బుక్ చేయడం మరియు బోర్డింగ్ కార్డులను తీసుకొను కార్యక్రమమును పూర్తి చేశారు. విమానాశ్రయంలో హుజూర్ అన్వర్‌కు వీడ్కొలు పలకడానికి గౌ॥ రఫీఖ్ అహ్మద్ హయాత్ అమెరికా జమాఅత్ అమీర్ గారు, గౌ॥ సాహెబ్జాదాహ్ మిర్జా వఖాస్ అహ్మద్ నాయిబ్ సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్ యు.కే గారు, గౌ॥ మేజర్ మహ్మూద్ అహ్మద్ ప్రత్యేక భద్రత ఉన్నతాధికారి గారు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలాతో పాటు వచ్చారు.

జమాఅత్ అహ్మదియ్య అమెరికా వారు ఈ పర్యటనకు చెందిన కొన్ని వ్యవహారాలను చక్కబెట్టడం కోసం ఇద్దరు సభ్యులతో కూడిన ఒక బృందాన్ని లండన్‌కు పంపించారు. ఆ బృందంలో గౌ॥ మున్ఇం నయీం చేర్మెన్ హ్యూమానిటి ఫస్ట్ అమెరికా గారు, గౌ॥ డాక్టర్ తన్వీర్ అహ్మద్ గారు ఉన్నారు. అమెరికా నుండి వచ్చిన ఆ ఇద్దరు సభ్యులు కూడ ఈ ప్రయాణంలో హుజూర్ బృందంలో పాల్గొన్నారు.

2 :45 నిమిషాలకు ఒక ప్రత్యేక ప్రోటోకాల్ ఏర్పాట్లను అనుసరించి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు విమానంలోకి ప్రవేశించారు. యునటైడ్ ఏయిర్‌లైన్‌కు చెందిన విమానం (యుఏ959) 3:20 నిమిషాలకు హెథ్రో లండన్ విమానాశ్రయం నుండి షికాగో(అమెరికా) కు బయలు దేరింది. సుమారు 8 గంటల 30 నిమిషాల ప్రయాణం తరువాత షికాగోకు చెందిన కాలమాణం ప్రకారం 5 గంటల 53 నిమిషాలకు విమానం షికాగోకు చెందిన ఓ హరే అంతర్జాతీయ్య విమానాశ్రయానికి చేరుకున్నది.

(షికాగో (అమెరికా) కాలమాణం ఇంగ్లాండ్ కాలమాణం కంటే 6 గంటలు వెనకకు ఉంటుంది.)

**అమెరికాలో హుజూర్ అన్వర్ గారికి ఆధారభిమానాలతో కూడిన ఘనస్వాగతం:-**

యు.ఎస్.ఏ అమీర్ సాహెబ్ గౌ॥ సాహెబ్జాదహ్ మిర్జా మఘ్ఫూర్ అహ్మద్ గారు మరియు యు.ఎస్.ఏ నాయిబ్ అమీర్ సాహెబ్ గౌ॥ డాక్టర్ నసీం రహ్మతుల్లాహ్ గారు విమానపు ద్వారం వద్ద హుజూర్ అన్వర్ గారికి స్వాగతం పలికారు.

అదే విధముగా యునటైడ్ ఏయిర్ లైన్ 5వ టెర్మినల్ యొక్క అసిస్టెంట్ మేనేజర్ మిష్టర్ ........ గారు, షికాగోకు చెందిన ఏయిర్ పోర్ట్ అథారిటికి చెందిన మేనేజర్ మిష్టర్..........గారు, ప్రాంతీయ పోలీస్ చీఫ్ మరియు కస్టమ్‌బార్డర్ పెట్రోల్ వి.ఐ.పి రిసీపిష్చన్ ఇంచార్జ్ మిష్టర్ ఫారిసి గార్లు కూడ విమానపు ద్వారం వద్ద హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారికి స్వాగతం పలికారు. ఆ తరువాత ఒక ప్రత్యేక ప్రోటోకాల్ ఏర్పాటు ప్రకారం హుజూర్ అన్వర్‌ను ఒక ప్రత్యేక మైన లాంజ్‌లోకి తమతో పాటు తీసుకవెళ్ళారు.

లాంజ్‌లో వసీం మలిక్ గారు నాయిబ్ అమీర్ అమెరికా, అమ్జద్ మహ్మూద్ ఖాన్ గారు నేష్నల్ సెక్రటరి అమూరే ఖారిజా గార్లు కూడ హుజూర్ అన్వర్‌ను స్వాగతించారు. లాంజ్‌లో గౌ॥సాహెబ్జాది అమతుల్ ముసవ్విర్ సాహెబా శ్రీమతి గౌ॥ అమీర్ సాహెబ్ ము.ఎస్.ఏ గారు హజ్రత్ భేగం సాహిబా మద్దెజిల్లాహో తాలాను స్వాగతించారు. ఆ లాంజ్‌లోకే ఇమిగ్రేషన్ అధికారి వచ్చి పాస్‌పోర్ట్‌ను పరిశీలించారు.

6:20 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు విమానాశ్రయం నుండి బయటికి వచ్చారు. గౌ॥ డాక్టర్ హమీదుర్రహ్మాన్ నాయిబ్ అమీర్ యు.ఎస్.ఏ గారు, గౌ॥ అజ్‌హర్ హనీఫ్ గారు నాయిబ్ అమీర్ మరియు ముబల్లిఘ్ ఇంచార్జ్ యు.ఎస్.ఏ, గౌ॥ ముఖ్తార్ అహ్మద్ ముల్‌హి గారు నేష్నల్ జనరల్ సెక్రటరి, గౌ॥ డాక్టర్ బిలాల్ రానా గారు నేషనల్ సెక్రటరి అమూరే ఆమా, మలిక్ బషీర్ అహ్మద్ గారు నేష్నల్ అమీన్, గౌ॥ శంషాద్ అహ్మద్ నాసిర్ గారు ముబల్లిఘ్ సౌత్ వర్జీనీయ, గౌ॥ అర్షద్ అహ్మద్ మాహి గారు ముబల్లిఘ్ షికాగో గారు అందరు కలిసి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిని స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు.

ఇప్పుడు విమానాశ్రయం నుండి జాయిన్ జమాఅత్ కేంద్రమైన " మస్జిద్ ఫతహ్ అజీం" కు బయలుదేరినారు. షికాగోకు చెందిన విమానాశ్రయపు 5వ టెర్మినల్ యొక్క అసిస్టెంట్ మేనేజర్ కూడ హుజూర్ అన్వర్ గారితోనే ఉన్నారు. వీరు లాంజ్‌లో తమ అకాంక్షను వ్యక్తపరిచి హుజూర్ అన్వర్ తో కలిసి ఒక ఫోటో దిగారు. హుజూర్ అన్వర్ గారు విమానాశ్రయం బయట ఉన్న వాహనంలో కూర్చుంటున్న సమయంలో కూడ ఆ మేనేజర్ హుజూర్ అన్వర్ గారి వాహనం వద్ద నిలబడ్డారు. వారి కన్నుల నుండి కన్నీరు కారుతుంది. వారు ఇలా అన్నారు. నా జీవితం మొత్తానికి ఈ రోజు ఒక ఆధ్యాత్మికత సంతరించుకున్నది. నా ఏ పుణ్యకార్యం పనికి వచ్చిందో తెలియదు కాని, ఈ రోజు నేను ఇంత గొప్ప ఆధ్యాత్మిక మహా పురుషుడిని కలిసే భాగ్యమును పొందాను. నాకు ఆ మహా పురుషుని సాన్నిహిత్యపు భాగ్యం లభించింది. నాకు చాలా గొప్ప ప్రతిఫలం లభించింది. నేటి ఈ ఘటన జీవితమంతయు గుర్తుంచుకొనునట్టి సంఘటన.

షికాగో ఏయిర్‌పోర్ట్ ఆథారిటి 5వ టెర్మినల్ మేనేజర్ మిష్టర్ బెన్ సిపియోరా గారు కూడ తమ ఆకాంక్షను వ్యక్తపర్చి హుజూర్ అన్వర్ గారితో ఫోటో దిగారు. వీరు ఆ రోజు సెలువుపై ఉన్నారు. కాని వారికి ఖలీఫతుల్ మసీహ్ వస్తున్నారనే విషయం తెలియగానే వారు తమ సెలువును రద్దు చేసుకొని హుజూర్‌అన్వర్ గారిని స్వాగతించుటకు, హుజూర్ అన్వర్ ను కలుసుకొనుటకు వచ్చారు. ఆపై ఇలా అన్నారు.





హుజూర్ 2012లో షికాగోకు వచ్చినప్పుడు నేను కలువలేక పోయాను. ఈ రోజు నాకు వస్తున్నారనే విషయం తెలియగానే నా సెలువును రద్దు చేసుకొని హుజూర్ ను చూడడానికి, కలవడానికి వచ్చాను అని అన్నారు.

6గంటల45 నిమిషాలకు హుజూర్ అన్వర్ విమానాశ్రయం నుండి బయలుదేరి సుమారు ఒక గంట ప్రయాణం చేసిన తరువాత 7 గంటల 40 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారు జాయిన్ జమాఅత్‌కు చేరుకున్నారు.

"మస్జిద్ ఫతహ్ అజీం"ను రంగు రంగుల లైట్లతో ఆలంకరించారు. వాటి వలన మస్జిద్ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి చాలా దూరం వరకు వెలుగులు విరజిమ్ముతున్నాయి. తమ ప్రియమైన ఖలీఫా గారి ఆహ్వానించుటకు మరియు హుజూర్ అన్వర్ గారి శుభప్రదమైన ముఖమును దర్శించుకొనుటకు అమెరికా ఖండానికి చెందిన సుదూర ప్రాంతపు నగరాలు మరియు గ్రామాల నుండి హుజూర్ అన్వర్ గారి అభిమానులు వందలాది సంఖ్యలో ఉదయం వరకే అక్కడికి చేరుకున్నారు. పురుషులు, స్త్రీలు మరియు పిల్లలు, వృద్ధులతో కూడిన ఒక జన సముద్రంలా కనిపించసాగింది. వారందరు తమ ప్రియమైన, అభిమానమైన ఖలీఫాను చూడడానికి పరితపించసాగారు.

జాయిన్ జమాఅత్‌సభ్యులే కాకుండా ఆస్టన్, బాల్టీమోర్, బూస్టన్, బ్రోక్లైన్, బేపొవాయింట్, సెంట్రల్ జర్సీ, షికాగో, కోలంబోస్, హవాయి, డేటన్, డెట్రాయిట్, డలాస్, అట్లాంటా, హార్ట్‌ఫోర్డ్, హొూస్టెన్, ఇండియానా, కన్సాస్ సిటీ, సియాటల్, సేయింట్ లాయిస్, లాంగ్ ఆయిలేండ్, మేరిలాండ్, ఆయివా, మియామి, మిల్వాకి, నార్త్ జర్సీ, నార్త్ వర్జీనియా, పోర్ట్ ల్యాండ్, న్యూయార్క్, వాషింగ్టన్, రెచ్మండ్, సేక్రామింటూ, ఫలాడెల్ఫియా, పేట్స్‌బర్గ్, ఫైయినేక్స్, ఓష్‌కోష్, అవుర్‌లేండ్, సేయింట్ పాల్, సౌత్ వర్జీనీయా, తూసాన్, వాలంగ్‌బరో, యార్క్, సరాక్యూజ్‌కు చెందిన జమాఅత్‌ల నుండి కూడ వందాలది మంది అభిమానులు చేరుకున్నారు.

మరల కొన్ని జమాఅత్‌ల నుండి కొందరు సభ్యులుచాలా దూరాన్ని ప్రయాణించి తమ ప్రియతమ ఖలీఫాను అహ్వానించుటకు జాయిన్‌కు చేరుకున్నారు. అల్ అబామా నుండి వచ్చివారు 782 మైళ్ళను, షార్కట్ నుండి వచ్చినవారు 813 మైళ్ళను, బ్రోక్లైన్ నుండి వచ్చిన వారు 839 మైళ్ళను, అల్‌బాని నుండి వచ్చిన వారు 864 మైళ్ళను, డెలాసెస్ నుండి వచ్చేవారు 961 మైళ్ళ దూరాన్ని ప్రయాణించి జాయిన్‌కు చేరుకున్నారు.

అదే విధముగా లాస్ వేగాస్ నుండి వచ్చినవారు 1778 మైళ్ళను, తూసాన్ నుండి వచ్చినవారు 1784 మైళ్ళను, సియాటిల్ నుండి వచ్చినవారు 2014 మైళ్ళను, లాస్ ఏంజిల్స్ నుండి వచ్చిన వారు 2046 మైళ్ళను, సెక్రామింటో జమాఅత్ నుండి వచ్చిన వారు 2072 మైళ్ళ దూరాన్ని ప్రయాణించి తమ ప్రియతమ ఖలీఫాను చూడడానికి మరియు అహ్వానించడానికి జాయిన్‌కు చేరుకున్నారు.

ఈ సభ్యులలో పురుషులు మరియు స్త్రీలలో అధికులు తమ జీవితంలో మొదటి సారిగా హుజూర్ అన్వర్ గారిని చూడడానికి, తమ ప్రియతమ ఖలీఫా తమకు చాలా దగ్గరి నుండి చూడడానికి వచ్చారు. వారి ఒక్కొక్క క్షణం ఎదురు చూపులతో ఎంతో భారంగా గడిచిపోతున్నాయి. ఎం.టి.ఏకు చెందిన కెమరా అట్టి ఆహ్వాన ఘట్టాన్ని చిత్రీకరిస్తున్నది. ప్రతి ఒక్కరి చూపు హుజూర్ అన్వర్ గారి వాహనం ప్రవేశించు అహ్మదియ్య సెంటర్ ద్వారం వద్దనే కేంద్రీకృతమై ఉన్నది.

చివరికి ఆ అపురూపమైన శుభప్రదమై, అనుక్షణం గుర్తుంచుకోదగిన చారిత్రాత్మక క్షణం రానే వచ్చింది. సరిగ్గా 7 గంటల 35 నిమిషాలకు హుజూర్ అన్వర్ గారు వాహనం నుండి బయటికి వచ్చారు. తమ చేతిని పైకి ఎత్తి అందరికి అస్సలాము అలైకుం తెలిపారు. మరోవైపు నుండి కూడ సభ్యులు చేతులు పైకి ఎత్తారు. హుజూర్ అన్వర్ తమ అభిమానులను చూస్తూండిపోయారు. ఆ అభిమానులు, ఖిలాఫత్‌కు అంకితభావం గల మిరుగుడు పురుగుల చూపులన్నియు తమ ప్రియమైన ఇమాం శుభప్రదమైన ముఖాన్ని చూస్తూనే ఉండిపోయారు. అనేక మంది కన్నుల నుండి కన్నీరు కారసాగింది. సభ్యులు నినాదాలు చేయసాగారు. స్త్రీలు మరొక ప్రాంగణంలో ఉన్నారు. హుజూర్ అన్వర్ తమ అభిమానుల మధ్యలో నుండి నడుస్తూ వెళ్ళుతున్నారు. మహిళల ప్రాంగణం వైపు చూస్తూ తమ చేతిని పైకి ఎత్తారు. వారికి కూడ అస్సలాము అలైకుం తెలిపారు. నలువైపుల నుండి వ అలైకుం అస్సలాం అనే సమాధానాలు మారుమ్రోగాయి. మహిళలు, బాలికలు తమ చేతులను ఎత్తి తమ ప్రియతమ ఖలీఫాకు స్వాగతం పలికారు. నేడు జాయిన్ నేలపై ప్రేమాభిమానాలతో కూడిన నూతన గాథలు లిఖించబడసాగాయి.

ఏర్పాట్లు మస్జిద్ ఫతహ్ అజీం కు బయట ఉన్నటు వంటి అతిథి గృహంలో చేశారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి చేరుకున్నారు. 8 గంటల 10 నిమిషాలకు హుజూర్ అన్వర్ మస్జిద్ ఫతహ్ అజీంకు చేరుకొని మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను కలిపి చదివించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ తమ నివాసానికి తిరిగి వెళ్ళిపోయారు.

**జమాఅత్ అహ్మదియ్య అమెరికాను గూర్చిన సంక్షిప్త పరిచయం:-**

జమాఅత్ అహ్మదియ్య అమెరికా చరిత్రలో 1920వ సంవత్సరం చాలా ప్రత్యేకతను సంతరించుకున్న సంవత్సరం. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు గారి ఆదేశం మేరకు లండన్ నుండి హజ్రత్ డాక్టర్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజి గారు అమెరికాకు మొదటి ముబల్లిఘ్‌గా 26 జనవరి 1920వ తేదిన ఇంగ్లాండ్ ఓడరేవు అయినా లివర్ పూల్ నుండి బయలుదేరినారు. 21 రోజుల ప్రయాణం తరువాత 15 ఫిబ్రవరి 1920న వారు అమెరికాలోని ఫలాడ్ లిఫియా ఒడరేవుకు చేరుకున్నారు. కాని వారిని ఆ దేశంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నారు. అంతేగాకా ఏ ఓడలో వచ్చారో అదే ఓడలో తిరిగి వెళ్ళమని తీర్మాణం చేశారు. హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజి గారు ఈ తీర్మాణంనకు వ్యతిరేకముగా వాషింగ్‌టన్ న్యాయస్థానంలో వ్యాజ్యము వేశారు. అందువలన వారిని సముద్రపు తీరాన ఒక ఇంట్లో బంధించారు, ఒక విధముగా చెప్పదలచినచో ఖైది చేశారు. ఆ ఇంటి నుండి బయటికి వెళ్ళడాన్ని నిషేదించారు. కాని పైకప్పుపై తిరుగుటకు అనుమతి గలదు. ఆ ఇంటి తలుపు రోజు కేవలం 2 సార్లు మాత్రమే తెరుచుకునేది.

ఆ ఇంట్లోనే మరికొందరు యురోపియన్‌లు కూడ ఖైది చేయబడ్డారు. హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజి గారు ఆ సందర్భం నుండి ప్రయోజనాన్ని పొందుతూ తమ తోటి ఖైదీలకు ప్రచారం చేయడం ప్రారంభించారు. ఫలితముగా 2 నెలల వ్యవధిలోనే 15 మంది ఖైదీలు ఇస్లాంను స్వీకరించారు.

అమెరికాకు చెందిన భూభాగంలో బైఅత్ చేసిన మొట్టమొదటి అహ్మదీయుని పేరు మిస్టర్ ఆర్.ఐ రౌచ్‌ఫోర్డ్. వారు గాకుండా బైఅత్ చేసిన వారు జెమీకా బ్రిటీష్ గయానా, పోలాండ్, రష్యా జర్మనీ, అజోరూస్, బెల్జియం, పోర్తుగాల్, ఇటలీ, ఫ్రాన్స్‌కు చెందినవారు ఉన్నారు.

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు గారికి హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజి గారు అమెరికాలో ఖైది చేయబడ్డారనే విషయం తెలియగానే వారు  రజి అమెరికా ప్రభుత్వపు ఈ విధానం పట్ల చాలా తీవ్ర విచారణను వ్యక్తపరుస్తూ ఇలా తెలిపారు. "అమెరికా తానొక శక్తి వంతమైన దేశంగా ప్రకటించుకుంటుంది. ఇప్పటి వరకు ఆ దేశం ప్రాపంచిక ప్రభుత్వాలతో పోరాడవచ్చును,  వాటిని ఓడించి ఉండవచ్చును. కాని ఆధ్యాత్మిక ప్రభుత్వానితో అది ఇంతవరకు పోరాటం చేసి చూడలేదు. ఇప్పుడు అది మనతో పోరాడిచూసినచో అది మనలను ఎన్నటికి ఓడించలేదని తెలుసుకుంటుంది. ఎందుకనగా అల్లాహ్ తాలా మనకు తోడుగా ఉన్నాడు. మనం అమెరికాకు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ప్రచారం చేద్దాం. వారిని ముసల్మానులుగా తీర్చిదిద్ది వారిని అమెరికాకు పంపుదాం. వారిని అమెరికా అడ్డుకోలేదు. అమెరికాలో ఒకరోజు లా ఇలాహ ఇల్లా ల్లాహు ముహమ్మదుర్రసూ లుల్లాలహ్ అనే కలిమా మారుమ్రోగుతుంది, తప్పకుండా మారుమ్రోగుతుందని నేను విశ్వసించుతున్నాను.

మే1920లో అమెరికా ప్రభుత్వం హజ్రత్ ముఫ్తి సాహెబ్ రజిపై ఉన్న నిబంధనలను తొలిగించింది. అందుకు గల ప్రధాన కారణమేమనగా, వారు రజి ఖైదీలు చేయబడిన వారందరిని ఎక్కడ ముసల్మానులుగా మార్చివేస్తారో అనే భయం పట్టుకున్నది. అందుకే అక్కడి ప్రభుత్వం వారిని అమెరికాలో ప్రవేశించుటకు అనుమతిని ఇచ్చింది. హజ్రత్ ముఫ్తి సాహెబ్ రజి గారు న్యూయార్క్‌లో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని జమాఅత్ మిషన్‌ను ప్రారంభించారు. ఆ తరువాత 1921లో వారు రజి షికాగోకు వెళ్ళారు. అక్కడ ఒక భవనాన్ని కొనుగోలు చేసి జమాఅత్ కేంద్రాన్ని స్థాపించారు. ఈ భవనంను మిషన్ హౌజ్‌గా, నివాసంగా, మరియు మస్జిద్‌గా కూడ ఉపయోగించేవారు.  జులై 1921లో వారు రజి ఆ మిషన్ హౌజ్ నుండే జమాఅత్ అమెరికాకు చెందిన "ముస్లిం సన్‌రైజ్" అనే సంచికను ప్రారంభించారు. ఈ సంచిక నేటికి కూడ క్రమం తప్పకుండా ప్రచురించబడుతూనే ఉన్నది.

(మిగితా భాగం తదుపరి సంచికలో)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 16-23 FEB 2023 Issue No. 7-8.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

(గత సంచిక తరువాత) ఇప్పుడు నేను అల్లాహ్(దైవ) స్మరణ గురించి కొన్ని విషయాలను సంక్షిప్తంగా తెల్పుతాను. అల్లాహ్ తఅలా ఖుర్ఆన్ కరీమ్‌లో దైవ స్మరణ విశిష్టత, ప్రాముఖ్యత గురించి వివరిస్తూ విశ్వాసులు అత్యధికంగా దైవ స్మరణ చెయ్యాలని బోధించినాడు. అల్లాహ్ తఅలా సూరహ్ అల్ అన్కబూత్ లో ఇలా తెల్పినాడు: 'వలజిక్‌రుల్లాహి' అనగా- దైవ స్మరణే అన్నింటికంటే గొప్ప విషయము. మీరు సాఫల్యాన్ని పొందేందు కొరకు అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించుము. ఇంకా ఇలా తెల్పినారు:-మీరు, మీ తండ్రి,తాతలను స్మరించుకున్నట్లే అల్లాహ్ తఅలాను కూడ స్మరించుకోండి. ఇంకా- కూర్చున్నప్పుడు, నిల్చున్నప్పుడు మరియు పడుకున్నప్పుడు, వ్రంగినప్పుడు అన్నిరకాలుగా అల్లాహ్‌ను గుర్తుచేసుకోండి. ఇంకా- మీరు నన్ను గుర్తుచేసుకుంటే, నేను మిమ్ములను గుర్తుచేసుకుంటాను, మిమ్ము మర్చిపోను. అల్లాహ్ తఅలా సూరహ్ అర్రఅద్‌లో ఇలా తెల్పినాడు;- అల్లాహ్ స్మరణతోనే మనశ్శాంతి లభిస్తుంది. (నిత్యం)అల్లాహ్ స్మరణ చేసే ఇండ్లను ఉన్నత స్థాయిలో నిల్పుతాడు. విశ్వాసి మనస్సు అల్లాహ్‌ను స్మరించకుండా ఉండలేదు.

దైవ స్మరణ గురించి హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఉపదేశాలను మీ ముందు ఉంచుతాను, వారు ఇలా తెల్పినారు;- "దైవ స్మరణ చేసేవారు మరియు దైవ స్మరణ చేయనివారి ఉదాహరణ సజీవుడు, నిర్జీవుని వలెనున్నది అనగా! దైవ స్మరణ చేసేవారు సజీవుడు, (దైవస్మరణ) చేయనివారు నిర్జీవునితో సమానము." మరో సందర్భంలో ప్రవక్త(స) ఇలా తెల్పినారు;-"ఓ ప్రజలారా! స్వర్గపు తోటల్లో విహరించేదుకు కృసి చేయండి."- సహబాలు; ఓ అల్లాహ్ ప్రవక్తా! స్వర్గపు తోటలు అంటే ఏమిటి? అని విజ్ఞప్తి చేసారు;- ప్రవక్త(స) "అల్లాహ్‌ను స్మరించే సమావేశాలే స్వర్గపు తోటలు"అన్నారు.ఇంకావారు(స) తెల్పినారు;- "అల్లాహ్‌ను ముఖ్యంగా ఉదయం, సాయంత్రాల్లో స్మరించండి." ఇంకా;- "అల్లాహ్ యొక్క దైవదూతలు దైవస్మరణ జరిగే సమావేశాలను వెతుక్కుంటూ తిరుగుతారు, వారికి అల్లాహ్ స్మరణ జరిగే సమావేలు కన్పించగానే అక్కడే కూర్చోని తమ రెక్కలను వారిపై పరుస్తాయి. అక్కడి వాతావరణమంతా వారి రెక్కల శుభాలతో నిండిపోతుంది. ప్రజలు ఆ సమావేశాల నుండి వెళ్ళగానే ఆ దైవదూతలు కూడ ఆకాశం పైకి వెళ్ళిపోతారు." ప్రవక్త(స) ఇలా తెల్పినారు;- అల్లాహ్ తఅలా "నేను, నా దాసుని సంకల్పం ప్రకారం అతనితో వ్యవహరిస్తాను. నా దాసుడు నన్ను గుర్తుచేసుకున్నప్పుడు నేను వాని వెంటే ఉంటాను. అతను నన్ను తన మనస్సులో తలుచుకుంటే, అతన్ని నేను నా మనసులో తల్చుకుంటాను. అతడు నా గురించి ఏదైన సమావేషంలో ప్రస్తావిస్తే, నేను అంతకంటే మంచి సమావేషంలో అతని గురించి ప్రస్తావిస్తాను. ఒక వేళ అతను నా వైపు ఒక జానెడు వస్తే, నేను వారి వైపు ఒక అడుగు వస్తాను. అతడు ఒక గజం నా వైపుకు వస్తే, నేను వాని వైపుకు రెండు గజాలు వస్తాను. అతడు నా వైపు నడిచి వస్తే, నేను వాని వైపుకు పరుగెత్తుకుంటూ వస్తాను."

ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) జీవిత ప్రతి సందర్భంలో అనేక దుఆలను నేర్పి, ముసల్మానుల జీవితాన్నే దైవ స్మరణతో నింపినారు. కావున ఒక ముస్లిం హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) నేర్పిన దుఆలన్నింటిని కంఠస్తం చేసుకుని, ఆయా సందర్భాల్లో పఠిస్తే వారి జీవితపు ప్రతి క్షణం దైవస్మరణతో నిండిపోతుంది. ఉదా॥ అత్యుత్తమమైన దైవ స్మరణ 'బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్'. ప్రతి పనికి ముందు దీన్ని పఠంచాలనే ఆజ్ఞ కలదు. అల్లాహ్ పేరు స్మరించకుండా చేసే పనిలో శుభాలు కలుగవని హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) తెల్పినారు. అలాగే 'అవుజుబిల్లాహి మినష్షైతానిర్రజీమ్/సుబ్‌హానల్లాహ్/వల్‌హ్మదులిల్లాహ్/అల్లాహ్అక్బర్/ఇన్నలిల్లాహివిన్నఇలైహిర్రాజిఊన్/లాహౌలవలాఖువ్వత ఇల్లాబిల్లాహి/సుబ్‌హానల్లాహివబిహ్మదిహీ సుబ్‌హానల్లాహిల్ అజీమ్/లాఇలాహిల్లల్లాహి' మొదలగునవి గొప్ప దైవస్మరణలు. హజ్రత్ ముహమ్మద్(స.అ.స), ఇటువంటి అనేక దుఆలను మనకు నేర్పినారు. అల్లాహుమ్మసల్లి అలాముహమ్మదిన్ వఅలా ఆలిముహమ్మదిన్ వ్వబారిక్ వసల్లం ఇన్నక హమీదుమ్మజీద్.

హజ్రత్ మసిహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఇలా సెలవిచ్చారు;- "ఖుర్ఆన్ కరీమ్‌లో ఇలా కలదు- 'ఉజ్‌కురూనీ అజ్‌కురుమ్ వష్కురూలీ వలా తక్‌ఫురూని' అనగా!-ఓ నా దాసులారా! మీరు నన్ను తలచుకోని, నా సంస్మరణలో మునిగి ఉండండి. నేనే కూడ మిమ్ములను మర్చిపోకుండా, కనిపెట్టుకునే ఉంటాను. మరియు నాకు కృతజ్ఞతలు తెల్పండి, నా అనుగ్రహాలను కొనియాడుతుండండి, అవిశ్వాసాన్ని అవలంభించకండి. ఈ ఆయత్ ద్వారా, దైవస్మరణ నుండి దూరం ఉండటం, అశ్రద్ధను ప్రదర్శించటం అవిశ్వాసంతో సమానమని తెలుస్తుంది. కావున ఎవరైతే అశ్రద్ధ వహిస్తారో వారు అవిశ్వాసులతో సమానము. మన మనస్సు ఎల్లప్పుడు దైవస్మరణలోనే నిమగ్నమై ఉండాలి. ఒక్క క్షణం కూడా దానినుండి దూరం ఉండరాదు. కూర్చున్నప్పుడు,నిల్చున్నప్పుడు,నడుస్తూ, పరుండి ప్రతి క్షణం ఆయన సంస్మరణలోనే నిమగ్నమై ఉండడం నిజమైన దైవదాసుని ముఖ్య లక్షణం. ఇలా అల్లాహ్ స్మరణలో నిమగ్నమై ఉన్నప్పుడే ఆయన సహాయం అందుతుందని ఆశించగలము."

(మల్ఫూజాత్ సం॥5, పుట-254-ఇంగ్లాండ్ ప్రచురణ)

"తమ ఆచరణను సంస్కరించుకొని అల్లాహ్‌ను నిత్యం స్మరించండి, అశ్రద్ధ చూపకండి. ఏ విధంగానైతే పరుగెత్తే జంతువు అలసిపోయినప్పుడు వేటగాని వశమవుతుందో, అధేవిధంగా అల్లాహ్ స్మరణ నుండి దూరం ఉండేవాడు షైతాన్ వశమవుతాడు."(మల్ఫూజాత్ సం॥ 3, పుట-221, ఖాదియాన్ ప్రచురణ)

"దైవస్మరణ ముఖ్యోధేశ్యం ఏమిటంటే....మానవుడు అల్లాహ్‌ను మర్చిపోరాదు. ఆయన తన ముందే ఉన్నాడని భావించినప్పుడే దుష్కార్యాల నుండి దూరం ఉంటాడు...... అల్లాహ్ తఅలా యొక్క పరిపూర్ణ విశ్వాసుల గురించి"లా తుల్‌హీహిమ్ తిజారతున్‌వ్వలా బైఉన్ అన్‌జిక్‌రిల్లాహి' అని తెల్పినాడని గుర్తుంచుకోవాలి.....అల్లాహ్‌తో నిజమైన సంబంధాన్ని, భక్తిని ఏర్పాటు చేసుకున్నవారు అల్లాహ్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ మర్చిపోరు."

మరోచోట ఇలా తెల్పినారు;- "మీరు, మీ తండ్రి,తాతలను స్మరించుకున్నట్లే, లేదా అంతకంటే ఎక్కువగా అల్లాహ్ తఅలాను కూడ స్మరించుకోండి. ఇక్కడ రెండు విషయాలును తెల్పుట జరిగింది, ఒకటి అల్లాహ్ స్మరణను తండ్రి,తాతల స్మరణతో పోల్చడం జరిగింది. దీని ఉద్ధేశ్యం ఏమిటంటే తండ్రి,తాతల పట్లస్వీయ, సహజమైన ప్రేమ ఉంటుంది. ఉదా॥ తల్లి పిల్లవాన్ని కొట్టినప్పుడు కూడా వాడు అమ్మ,అమ్మ అనే అంటాడు, కావున ఈ ఆయత్‌లో అల్లాహ్ తఅలాతో సహజమైన ప్రేమాభిమానాలను అలవర్చుకోవవాలని మానవునకి బోదించినాడు. ఇటువంటి ప్రేమాభిమానిలను పెంపొందించుకున్న తర్వాత అల్లాహ్ పట్ల విధేయత స్వయంగా పెంపొందుతుంది. మానవుడు అల్లాహ్‌తఅలాపై సహజమైన భక్తి,భావాలను పెంపొందించు కోవడమే అతను చేరుకోవలసిన నిజమైన ఉన్నత స్థానము."

హజ్రత్ ఖలీఫతుల్ మసిహ్ అల్ ఖామిస్ (ఐదవ) అయ్యదహుల్లాహ్ తఅలా ఇలా తెల్పినారు;- "ఖిలాఫత్‌తో ముడిపడి ఉన్న బహుమతులను పొందేందుకై అల్లాహ్ తఅలా ఏ కర్మలను, విషయాలనైతే ఆచరిచమని తెల్పినాడో వాటి ప్రకారం మనం మన జీవితాలను గడుపుతున్నామా?లేదా? వాటి స్థాయేమిటి? మన ఆరాధనల స్థాయి ఏవిధంగా ఉంది? మన నమాజ్‌ల స్థాయి ఏవిదంగా ఉన్నది? మన ప్రతి వాక్కు, చర్య (షిర్క్) బహుదైవారాధనకు దూరంగా ఉంటున్నామా?లేదా? మన ధన త్యాగాల స్థాయి ఏవిధంగా ఉంది.? మన విధేయత స్థాయి ఎలా ఉంది? అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త(స) కోరుకున్న స్థాయిని మనం పొందినామా? లేదా? ఈ కాలంలో హజ్రత్ మసిహ్ మౌవూద్(అ.స) తన సంఘ(జమాత్) సభ్యులు ఏ స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారో ఆ స్థాయిని పొందేందుకు నిత్యం కృషి చేస్తున్నామా? లేదా? అని నిత్యం సమీక్షించుకోవాలి. మనం మన ఆరాధనా స్థాయిని పెంచుకోవాలి, మన నమాజ్‌లను కాపాడుకోవాలి.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz